News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :163 | ఖమ్మం | మంగళవారం, జూలై 21, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఢిల్లీ రణరంగం

## ఉద్రిక్తంగా చలో పార్లమెంట్ పిలుపు



- సిజెపి కార్యకర్తల రాకతో పార్లమెంట్ వద్ద ఉద్రిక్త
- పోలీస్ బారికేడ్లను దాటుకుని వచ్చిన వేలదిమంది
- ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసుల లాఠీఛార్జి
- భాష్పవాయువు గోళాలను ప్రయోగించిన పోలీసులు
- పోలీసుల లాఠీలకు బెదరని యువకుడు
- కొట్టండి సర్ అంటూ.. గట్టిగా అరుస్తూ నిరసన

దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్-యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ మద్దతు దారులు బారికేడ్లను తోసుకొని పార్లమెంట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా

**దేశ రాజధాని ఢిల్లీ వేదికగా పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ఊహించని రీతిలో రణరంగం నెలకొంది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రశ్నాపత్రాల లీకేజీలు, సీబీఎస్ఈ మూల్యాంకనాల్లో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన చలో సంసద్ పార్లమెంట్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జంతర్ మంతర్ వద్ద ప్రారంభమైన నిరసన ప్రదర్శన పార్లమెంట్ వైపు దూసుకురావడంతో ఢిల్లీ పోలీసులు వారిని అడ్డుకునేందుకు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నిరసనకారులకు, భద్రతా దళాలకు మధ్య తీవ్ర తోపులాట జరగడంతో పరిస్థితి ఒక్కసారిగా అదుపు తప్పింది.**

## జెపి నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ

- పరీక్షల నిర్వహణ లోపాలపై ప్రశ్నలు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టు
- పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేత
- దీక్ష విరమిస్తున్నట్లు సోనమ్ వాంగ్‌చుక్ వెల్లడి
- అమిత్ షాతో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ



నీట్, ఇతర పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన ఓ లేఖను ఆయనకు అందజేశారు. సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా సుమారు పది నిమిషాల పాటు నడ్డాతో భేటీ అయ్యారు. వారి డిమాండ్లను పరిశీలించి, ప్రభుత్వంలోని

వివరాలు 2లో..



ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో

# ప్రాధాన్యం

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

- ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ
- రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం
- ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పథకంపై వివరణ
- నకిరేకల్ వాసి నాగరాజుకు లక్ష బహుమానం

క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు.

వివరాలు 2లో..





మేడిగడ్డ మరమ్మతులకు

# రంగం సిద్ధం..

## చివరి దశకు చేరుకున్న బ్యారేజీ పరీక్షలు

- నిపుణుల నివేదికల ఆధారంగా పునరుద్ధరణ
- భద్రతా అనుమతుల తర్వాతే బ్యారేజీల నిర్వహణ
- శాస్త్రీయ విధానంతో బ్యారేజీల పునరుజ్జీవనం
- కాళేశ్వరం పునరుద్ధరణపై మంత్రి ఉత్తమ్ వెల్లడి



కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యారేజీలపై నిర్వహిస్తున్న సమగ్ర శాస్త్రీయ పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని, వాటి ఆధారంగా మరమ్మతులు, పునరుద్ధరణకు అవసరమైన డిజైన్ల రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బ్యారేజీల పునరుద్ధరణలో ప్రభుత్వం పూర్తిగా శాస్త్రీయ విధానాన్నే అనుసరిస్తోందని స్పష్టం చేశారు. నిపుణులు భద్రతపై పూర్తి స్థాయిలో ధ్రువీకరించే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకురాబోమని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్, నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్

వివరాలు 2లో..




## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

- దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
- విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా

వివరాలు 2లో..

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

**నీట్, అయోధ్య విరాళాలపై చర్చకు విపక్షాల పట్టు**
**తొలిరోజే గందరగోళ పరిస్థితులు మధ్య వాయిదాల పర్వం**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం ఏర్పడింది. విపక్ష సభ్యులు పలుమార్లు స్పీకర్ పోడియం వద్దకు చేరి నిరసన తెలిపారు. దీంతో వారిని స్పీకర్ ఓంబిర్లా వారించారు. అయితే ఉభయసభలు మధ్యాహ్నం 12 గంటలకు వరకు వాయిదా పడ్డాయి. వివిధ అంశాలపై విపక్షాలు లోక్‌సభలో ఆందోళన చేశాయి. నీట్ పేపర్ లీకేజీ, అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ అంశాలపై

వివరాలు 2లో..

## సహకార బ్యాంకులో అక్రమాలు

- 12 కోట్ల మేర లూటీ వెలుగులోకి
- డిపాజిటర్ల డబ్బును మళ్లింపు
- బ్యాంకు మాజీ సీఈవో హస్తం!?
- క్లర్క్ తో కుమ్మక్కై కోట్లు స్వాహా
- బాధితులు పెద్ద ఎత్తున ఆందోళన
- శంషాబాద్ మున్సిపాలిటీలో ఘటన




ఇటీవల కాలంలో అక్రమాలకు అడ్డుఅదుపు లేకుండా పోతోంది. ఆఫీసర్లు, వార్డు బాయ్‌లు అనే తేడా లేకుండా దొరికిన కాడికి దోచుకుంటున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్‌లో 12 కోట్ల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. అమాయక ప్రజల డబ్బులు దోచుకోవటంతో వారంతా ఆందోళనకు దిగారు. బ్యాంకు సీఈవో బల్లమోని యాదయ్య, క్లర్క్ సురేందర్ యాదవ్ కుమ్మక్కై డిపాజిటర్ల డబ్బును అక్రమంగా మళ్లించినట్లు ఆరోపణలు చేస్తున్నారు. 2008 నుంచి 2011 వరకు బ్యాంకులో 12 కోట్ల

వివరాలు 2లో..

## డెంగ్యూ వ్యాక్సిన్‌కు భారత్ ఆమోదం

**వ్యాక్సిన్ అమ్మకాలకు భారత్ గ్రీన్ సిగ్నల్!**



భారతదేశంలో డెంగ్యూ నియంత్రణలో కీలక మలుపు తిరిగింది. జపాన్‌కు చెందిన ప్రముఖ ఔషధ సంస్థ టకేడా అభివృద్ధి చేసిన క్యూడెంగా డెంగ్యూ వ్యాక్సిన్‌కు భారత ఔషధ నియంత్రణ సంస్థ ఆమోదం తెలిపింది. దీంతో దేశంలో నియంత్రణ అనుమతి

వివరాలు 2లో..

## త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్ మృతి

**అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు వెల్లడి**

త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు . అగర్తలా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని ఆఫీస్ బాత్రూంలో అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ను గుర్తించిన సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మరణించినట్లు సమాచారం. ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించి ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ఘటన గురించి తెలియగానే ముఖ్యమంత్రి మాణిక్ సాహా డీజీపీ కార్యాలయానికి వెళ్లారు. అనురాగ్ ధన్‌ఖడ్ 1994 బ్యాచ్‌కు చెందిన త్రిపుర క్యాడర్ ఐపీఎస్. డీజీపీ

వివరాలు 2లో..

## ఊహించని పరిణామం

- జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల వ్యవహారం
- ట్రైనీ ఐపిఎస్‌ను సస్పెండ్ చేస్తూ.. ఆదేశాలు జారీ
- ఆత్మతహత్యకు యత్నంచిన ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి
- ఆమెవి అన్నీ తప్పుడు ఆరోపణలే..: ఉదయ్ కృష్ణారెడ్డి
- రిలేషన్ షిప్‌లో ఉన్నామని సూసైడ్ నోట్‌లో వెల్లడి



లైంగిక ఆరోపణల నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారం ఉత్కంఠగా మారింది. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కేసులో ఊహించని పరిణామం ఎదురైంది. ఓ వైపు ఆయనను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకోగా,మరోవైపు ఆయన ఆత్మహత్యకు పాల్పడగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

వివరాలు 2లో..

# ప్రజాగొంతుకపై అంకుశం!

దేశంలో ఆందోళనలను పట్టించుకునేందుకు పాలకులకు తీరిక లేకుండా పోయింది. కేంద్రంలోని ప్రభుత్వమైనా, రాష్ట్రాల్లోని వివిధ పార్టీల నేతృత్వంలో ఉన్న ప్రభుత్వాలకైనా ఇది కనపడడం లేదు. అన్నా హజారే లాంటి వారు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే స్థితిలతో పాలకులు లేరు. రాజకీయ అవినీతిపై ఆయన యుద్ధం చేస్తున్నా, ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. తాజాగా సామాజిక కార్యకర్త, విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఇరవైరోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ఆమరణ దీక్షలో ఉన్నారు. ఆయన ఎందుకు దీక్ష చేస్తున్నారు..ఎందుకు నిరసనలకు దిగారన్న కనీస ఆలోచన కూడా చేసే పరిస్థితిలో కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం లేదు. ఎన్‌డిఎకు మద్దతు ఇస్తున్న పార్టీలు కూడా కిమ్మనడం లేదు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యంలో పనికిరాదు. మొత్తంగా పోటీ పరీక్షల విశ్వసనీయత దెబ్బతినివున్న పరిస్థితుల్లో ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న సంస్కరణలపై మాట్లాడటా నికీ, తగిన చర్యలు చేపట్టడానికీ ప్రభుత్వానికి అభ్యంతరం ఉండనక్కరలేదు. ప్రజల పక్షాన నిరశనలు, ఉద్యమాలు చేయడం వాంగ్‌చుక్‌కు కొత్తకాదు. రేపోమాపో ఆయన దీక్ష విరమించినా ఎవరూ దానిని వైఫల్యంగా భావించరు. కానీ, నెలన్నరనుంచి సాగుతున్న ఈ ఉద్యమాన్ని బేఖాతరు చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ఠతెస్తుంది, మానవత్వం, జవాబుదారీతనం కొరవడ్డాయన్న అభిప్రాయానికి తావిస్తుంది. శాంతియు తంగా సాగుతున్న నిరసనను అలాగే ముగిసేట్టు చూడాల్సిన బాధ్యత ఇరుపక్షాలపైనా ఉంది. కొందరు నిస్వార్థ పరులు దేశం కోసం ఏదో చేయాలన్న తపనలో ఉంటారు. వారు తమ ఆకాంక్షను నిరసలన ద్వారా తెలియచేస్తారు. వాటిని గుర్తించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదు. తాజాగా సోనమ్ వాంగ్ చుక్ దీక్ష ఈ కోవలోకే వస్తుంది. నీట్ తప్పిదాలకు బాధ్యత వహిస్తూ కేంద్రవిద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో వాంగ్‌చురక్ దీక్షకు దిగారు. నిజానికి సోనమ్ ను పిలిచి మాట్లాడవచ్చు. లూఏదా ఆయన దీక్షను విరమించేలా, ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించ వచ్చు. కానీ ప్రభుత్వం అలా చేయకుండా యాన దీక్ష భగ్నానికి యత్నించింది. అంటే దీక్షలను కూడా తట్టుకునే స్థితిలో పాలకులు లేరని గుర్తించాలి. 1984లో లద్దాఖ్ వాసులకు ఎస్టీ హోదా ఇవ్వాలంటూ వాంగ్‌చుక్ తండ్రి వాంగ్యాల్ ఇలాగే దీక్షకు దిగితే నాటి ప్రధాని ఇందిరాగాంధీ స్వయంగా లెహ్ వెళ్ళి, డిమాండ్లు నెరవేరుస్తానని హామీ ఇచ్చి దీక్ష విరమింపచేసిన విషయం మరచిపోరాదు. 2011లో సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే దీక్ష సందర్భంలోనూ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మానవతా దృక్పథంతో వ్యవహరించారు. అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ చర్చించడం ద్వారా పెద్దమనసు చాటుకున్నారు. వాంగ్‌చుక్ ఈ దీక్షకు దిగడానికి బీజేపీమీద ఆయనకు ఉన్న పాతకక్షలే కారణమంటూ కొన్ని హిందీ చానెళ్ళలోనూ, సోషల్ మీడియాలోనూ బురదజల్లే పని జోరుగా సాగడం దారుణం కాక మరోటి కాదు. ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించిందని, పదికేజీలకు పైగా బరువు తగ్గారని, దీక్షసాగితే కీలక అవయవాల పై దుష్ప్రభావాలు తప్పవని వైద్యబృందం హెచ్చరించడంతో పోలీసులు ఆయనను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఈ పనిచేసే ముందు వాంగ్‌చుక్‌తో మాట్లాడివుంటే పాలక పార్టీ పెద్దల గౌరవం తగ్గేది ఏమీ లేదు.. ఆయన ప్రాణానికి ప్రమాదం ఉన్నది కనుక, దీక్ష విరమింపచేయా లంటూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేస్తూ, ప్రతీ పౌరుడి ప్రాణమూ విలువైనదేనని, వాంగ్‌చుక్‌కు ప్రభుత్వ వైద్యులతో నిరంతర పరీక్షలు నిర్వహిస్తూ, వైద్యపరమైన చర్యలన్నీ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఆయనతోపాటుగా ఆమరణదీక్షలో ఉన్న ముగ్గురు విద్యార్థినేతల ఆరోగ్యం బాగా దిగజారిందని, తక్షణమే దీక్షవిరమించాల్సిందిగా ఒకరిని వైద్యులు హెచ్చరించినట్టుగా వార్తలు వస్తున్నాయి. వాంగ్‌చుక్ మాత్రం తాను బయటకు బలహీనంగా కనిపిస్తున్నా, లోన గట్టిగానే ఉన్నానని హామీ ఇస్తున్నారు. తనను దీక్ష విరమించుకోవాలని ఒత్తిడి చేయవద్దని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వాంగ్‌చుక్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా, పార్లమెంట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభిం అయినా, ఎన్‌డిఎ పక్షనేతలు ఎవ్వరు కూడా వాంగ్‌చుక్‌ను పలకరించలేదు. ఆయన పక్షాన నిలవడానికి వారికి ధైర్యం లేకుండాపోయింది. దీక్షాస్థలిని సందర్శించి మద్దతు ప్రకటిస్తున్న ప్రముఖులు, నేతలు లేకపోలేదు. కొందరు స్వయంగా వచ్చి సంఘీభావం ప్రకటిస్తే, బీజేపీ ప్రభుత్వ కఠినవైఖరిని పలు వేదికలద్వారా మరికొందరు ప్రశ్నిస్తున్నారు. నీట్ వైఫల్యం మీద స్వయంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ, ధర్మేంద్రప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ, కాస్తంత ఆలస్యంగానైనా వాంగ్‌చుక్ పక్షాన మాట్లాడుతోంది. ఇకపోతే లద్దాఖ్‌కు రాష్ట్రహోదా, ఆరో షెడ్యూల్ రక్షణల కోసం గత ఏడాది వాంగ్‌చుక్ సుదీర్ఘపోరాటం చేసినప్పుడు కూడా ప్రభుత్వం ఏమాత్రం లక్ష్యపెట్టలేదు. పైగా, హింసను ప్రేరేపించారన్న ఆరోపణలతో, ఆయన మీద జాతీయ భద్రతాచట్టాన్ని ప్రయోగించి, జైల్లో పడేశారు. 170 రోజులు జైల్లో ఉన్నాక, సుప్రీంకోర్టులో కేసు చివరివిడత విచారణకు రెండురోజుల ముందు ప్రభుత్వం ఆయనను విడుదలచేసింది. దానితోపాటు, ఆయనను అరెస్టుచేయడానికి ప్రాతిపదికలుగా వాడిన పాకిస్థాన్‌తో సంబంధాలు, అనుమానస్పద విదేశీపర్యటనలు, అక్రమ విరాళాల సేకరణ ఇత్యాది ఆరోపణలను కూడా గాలికి వదిలేసింది. ఓ రకంగా ప్రజల గొంతుకపై పాలకులు అంకుశం దింపుతున్నారు. తాముకోరుకున్నట్లుగా పాలన సాగిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించడం లేదు. ఇందుకు తాజా ఘటనలే నిదర్శనం.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

విపక్ష సభ్యులు నినాదాలు చేశాయి. ప్రశ్నోత్తరాల సమయాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. కానీ విపక్ష సభ్యులు మాత్రం తమ నినాదాలను ఆపలేదు. దీంతో స్పీకర్ ఓం బిర్లా అసహనానికి గురయ్యారు. సభలో మొదటి రోజే ఇలా సాగితే అది చెడు సంప్రదాయాన్ని సూచిస్తుందని అన్నారు. ఆయన సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. ఇక రాజ్యసభలోనూ ఇదే తరహా సీన్ రిపీటైంది. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడారు. నీట్ ఎగ్జామ్ స్కాండిల్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారని, విద్యార్థులు నీట్ పరీక్ష పట్ల ఆందోళనకరంగా ఉన్నారని, లక్షలాది మంది పిల్లల భవిష్యత్తు గురించి తాను మాట్లాడబోతున్నట్లు చెప్పారు. నీట్ పరీక్ష లీకేజీ నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నారని, కానీ ఆ విద్యార్థులపై ప్రభుత్వం లాఠీఛార్జ్ చేస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థులు స్వరాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం బలగాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల్ని చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్‌కు తెగించారని ఖర్గే ఆరోపించారు. ఈ క్రమంలో రాజ్యసభ కూడా వాయిదా పడింది. తిరిగి ప్రారంభం అయినా అదే పరిస్థితి నెలకొనడంతో మధ్యాహ్నం 2.30 గంల వరకు ఉభయసభలు వాయిదా పడ్డాయి.



# ఢిల్లీ రణరంగం

మొదటిపేజీ తరువాయి..

చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు పెద్దఎత్తున మోహరించాయి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్డు మార్గంలో ఈ ఘటన జరిగింది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో ఆందోళనకారుల్ని పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ.. పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్



గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారుల్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీసు స్టేషన్ వద్ద బారికేడ్లు పెట్టి నిరసనకారుల్ని ముందుకు కదలకుండా చేశారు. అయినా తోసుకుని రావడంతో భద్రతా బలగాలు లాఠీఛార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడ్డారు. సైట్ వద్దే వారికి ప్రథమ చికిత్స అందించారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను బ్లాక్ చేశారు. ఐటీవో, సెంట్రల్ ఢిల్లీ రూట్లో ఇది కీలకమైన ప్రదేశం. పార్లమెంట్, జంతర్ మంతర్ ఈ మార్గంలోనే ఉన్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై లాఠీఛార్జ్ జరిగినట్లు తెలుస్తోంది. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. పోలీసులకు, సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. సుమారు 15 మంది ఆందోళనకారు లను అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే నిరసనకారులను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, సీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా దళాలు లాఠీఛార్జ్ చేశాయి. పలువురిని అరెస్టు చేశారు. మరోవైపు, ఇప్పటికే పార్లమెంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మూసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను కూడా మూసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎక్కడికక్కడ విద్యార్థులను అడ్డుకొనేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ.. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకొని పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పలువురు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం.

అక్రమాలపై పోరాడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి చెందిన నిరసనకారుడు భద్రతా దళాల లాఠీలకు ఏమాత్రం భయపడలేదు, బెదరలేదు. పైగా 'నన్ను కొట్టండి సర్, కొట్టిండి' అని గట్టిగా అరిచాడు. దీంతో భద్రతా సిబ్బంది షాక్ అయ్యారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నీట్ అక్రమాలపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సీజేపీ కార్యకర్తలు నిరసన కొనసాగిస్తున్నారు. కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడంతో సీజేపీ కార్యకర్తలు ర్యాలీగా అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పార్లమెంట్ వైపు దూసుకెళ్తున్న వారిని అడ్డుకునేందుకు భద్రతా దళాలు ప్రయత్నించాయి. సీజేపీ కార్యకర్తలను నిలువరించేందుకు లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పాయువు ప్రయోగించారు. ఈ నేపథ్యంలో కొందరు నిరసకారులు అక్కడి నుంచి కాస్త దూరంగా పరుగెత్తారు. అయితే ఒక నిరసకారుడు మాత్రం భద్రతా దళాల లాఠీఛార్జ్‌కు భయపడలేదు. అతడు ఏమాత్రం బెదరలేదు. పైగా లాఠీ దెబ్బలను ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యాడు. లాఠీలు ఝులిపిస్తున్న భద్రతా సిబ్బందితో 'నన్ను కొట్టండి సర్, కొట్టిండి' అని గట్టిగా అరిచాడు. దీంతో భద్రతా సిబ్బంది షాక్ అయ్యారు. కొంతసేపు అలాగే ఉండిపోయారు. ఇంతలో పక్కనే ఉన్న కొందరు భద్రతా సిబ్బంది జోక్యం చేసుకున్నారు. ఆ నిరసకారుడిని అక్కడి నుంచి వెనక్కి తీసుకెళ్లారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పలువురు రాజకీయ నేతలు, నెటిజన్లు దీనిపై స్పందించారు. 'తమ హక్కులు, ఉపాధి, దేశ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు యువత ఎప్పుడు వీధుల్లోకి వచ్చినా అణచివేత, భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాలకవర్గం పాల్పడుతుంది. లాఠీలు, బారికేడ్లు, పోలీసుల రక్షణ వెనుక ప్రభుత్వం ఇంకెంతకాలం దాక్కుంటుంది?' అని 'ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ' జాతీయ నాయకుడు ధీరజ్ గుర్జార్ ప్రశ్నించారు.

# సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 37కు పెంపు

మొదటిపేజీ తరువాయి..

(నంబర్ ఆఫ్ జడ్జెస్) అమెండ్‌మెంట్ బిల్, 2026ను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్‌పాల్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనిప్రకారం ఇప్పటికే ఉన్న సుప్రీంకోర్టు యాక్ట్, 1956ను మార్చనున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలి రోజే కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టడం విశేషం. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 33 మంది జడ్జిలున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 37కు పెరుగుతుంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో నీట్ యూజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే ప్రభుత్వం ఈ బిల్లును కేంద్రం సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు కొత్తదేం కాదు. దీనిపై కేంద్రం గతంలోనే ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనికి రాష్ట్రపతి కూడా ఇంతకుముందే ఆమోదం తెలిపారు. ఈ ఆర్డినెన్స్ ప్రకారం సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను 37కు పెంచుకోవచ్చు. అయితే, దీన్ని పూర్తిస్థాయి చట్టంగా తీసుకురావాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. అందుకోసమే బిల్లును రూపొందించి, ప్రవేశపెట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 ప్రకారం సుప్రీకోర్టు జడ్జీల సంఖ్యను చట్టం ద్వారా పార్లమెంటే నిర్ణయించవచ్చు. దీనికోసం సాధారణ మెజారిటీ ఉంటే చాలు. ఇతర రాజ్యాంగ సవరణ చట్టాలలాగా మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం లేదు. దీంతో ఈ బిల్లు త్వరగానే ఆమోదం పొందే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఇప్పుడు సుప్రీంకోర్టుకు 37 మంది జడ్జీలు ఉంటారు. అదనంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కూడా. సీజేఐతో కలిపితే మొత్తం 38 మంది జడ్జీలు అవుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 32 మంది జడ్జీలు పని చేస్తున్నారు. ఎన్‌డీయే ప్రభుత్వం గతంలో 2019లోనే జడ్జిల సంఖ్యను ఒకసారి పెంచింది. ఇప్పుడు మరోసారి పెంచేందుకు సిద్ధమైంది. భారత సుప్రీంకోర్టు జడ్జీలకు సంబంధించి గతంలో ఉన్న సంఖ్య ఇది. 1956లో సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 10 మంది జడ్జీలు ఉండేవారు. ఆ తర్వాత దీన్ని 1960లో 13కు పెంచింది అప్పటి కేంద్ర ప్రభుత్వం. ఆ తర్వాత 1977లో 17కు, 1986లో 25కు, 2008లో 30కి, 2019లో 33కు పెంచారు.

# నేడు, రేపు బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

మొదటిపేజీ తరువాయి..

కళ్యాణోత్సవం, రథోత్సవం.. మంగళవారం, బుధవారం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా పోటెత్తనున్నారు. ఈ నేపథ్యంలో బల్కంపేట పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసి పోనుంది. దాంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను మరో మార్గంలో మళ్లిస్తామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ వెల్లడించారు. గ్రీన్‌ల్యాండ్స్, సత్యం థియేటర్ నుంచి బల్కంపేట, ఫతేనగర్ వైపు వెళ్లే వాహనాలు ఎస్ఆర్ నగర్ టి జంక్షన్, బీకే గూడ మీదుగా సనత్‌నగర్ వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. ఫతేనగర్ ఫ్లై ఓవర్ నుంచి బల్కంపేట వైపు వాహనాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. కట్టమైసమ్మ గుడి, బేగంపేట వైపు మళ్లిస్తామని పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్స్ - ఫుడ్ వరల్డ్ నుంచి బల్కంపేట వైపు వాహనాలకు నో ఎంట్రీ అని చెప్పారు. బేగంపేట, కట్టమైసమ్మ ఆలయం నుంచి బల్కంపేట వైపు వచ్చే ట్రాఫిక్‌ను సత్యం థియేటర్, మైత్రీవనం వైపు మళ్లిస్తామని అన్నారు. ఎస్ఆర్ నగర్ టీ జంక్షన్ నుంచి ఫతేనగర్ వరకు ఉన్న చిన్న సందులు అన్నీ మూసివేస్తామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఆర్ అండ్ బీ కార్యాలయం, జిహెచ్ఎంసి గ్రౌండ్, నేచర్ క్యూర్ హాస్పిటల్ వద్ద సౌకర్యం కల్పించామని వివరించారు. ఈ ప్రాంతం వైపు వచ్చే వారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని వాహనదారులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

మొదటిపేజీ తరువాయి..

నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.




# బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

బాన్సువాడలో కుడితిలో పడిన ఎలుకలా పోచారం పరిస్థితి తయారైంది. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా ఆయన ఓడిపోవడం ఖాయం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎలక్షన్స్ ఎప్పుడు వచ్చినా బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన మోరీల్ శ్రీనివాస్ రావు, పలువురు నాయకులు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. గతంలో బాన్సువాడలో గులాబీ జెండాను ఎగురవేశాం. పెద్దాయన పోచారంను గెలిపిస్తే పోయి పోయి మునిగిపోయే పడవ కాంగ్రెస్ పార్టీలో చేరిండని ఎద్దేవా చేశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరి కుడిదిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నడు. ఈ సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బాన్సువాడలో మరోసారి గులాబీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఆయన అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ తరపున గెలిచి పార్టీ మారారని, ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి కూడా బాగోలేదని ఆయనకు అర్థమైందన్నారు. ఈ గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పార్టీ మారనని చెప్పిన పోచారం చివరకు మాట తప్పి పార్టీ మారారని ఆరోపించారు. స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు తాను ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకునే పరిస్థితి కూడా లేదని ఎద్దేవా చేశారు. పోచారం తన రాజకీయ భవిష్యత్తును తానే సమాధి చేసుకున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కూడా కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా చేతులెత్తేశారని ఆరోపించారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి కూడా అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఏ సభ పెట్టినా కేసీఆర్‌ను విమర్శించడమే సీఎం పనిగా మారిందన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, షాపుల్లో ఎరువుల సంచులు లేకపోతే యాప్‌లో కనిపించినా ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఢిల్లీకి పంపేందుకు సంచులు ఉంటున్నాయని, కానీ రైతులకు మాత్రం అందడం



లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పిల్లర్లు కుంగి 31 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు మరమ్మతులు ఎందుకు చేపట్టలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి ప్రతిరోజూ నీరు కిందకు వెళ్తున్నా పంపింగ్ చేయడం లేదన్నారు. రిజర్వాయర్లు డెడ్ స్టోరేజ్‌కు వెళ్తే ప్రభుత్వం మాత్రం 'కోల్డ్ స్టోరేజ్'లోకి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం అవసరమైతే రక్తమే కాదు ప్రాణాలు కూడా ఇస్తామని బీఆర్ఎస్ ఎప్పుడూ చెప్పిందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కూడా ప్రస్తుత ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

విపక్ష సభ్యులు నినాదాలు చేశాయి. ప్రశ్నోత్తరాల సమయాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. కానీ విపక్ష సభ్యులు మాత్రం తమ నినాదాలను ఆపలేదు. దీంతో స్పీకర్ ఓం బిర్లా అసహనానికి గురయ్యారు. సభలో మొదటి రోజే ఇలా సాగితే అది చెడు సంప్రదాయాన్ని సూచిస్తుందని అన్నారు. ఆయన సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. ఇక రాజ్యసభలోనూ ఇదే తరహా సీన్ రిపీటైంది. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడారు. నీట్ ఎగ్జామ్ స్కాండిల్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారని, విద్యార్థులు నీట్ పరీక్ష పట్ల ఆందోళనకరంగా ఉన్నారని, లక్షలాది మంది పిల్లల భవిష్యత్తు గురించి తాను మాట్లాడబోతున్నట్లు చెప్పారు. నీట్ పరీక్ష లీకేజీ నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నారని, కానీ ఆ విద్యార్థులపై ప్రభుత్వం లాఠీఛార్జ్ చేస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థులు స్వరాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం బలగాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల్ని చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్‌కు తెగించారని ఖర్గే ఆరోపించారు. ఈ క్రమంలో రాజ్యసభ కూడా వాయిదా పడింది. తిరిగి ప్రారంభం అయినా అదే పరిస్థితి నెలకొనడంతో మధ్యాహ్నం 2.30 గంల వరకు ఉభయసభలు వాయిదా పడ్డాయి.



# శిథిలావస్థలో అంగన్వాడి భవనం..

- చిన్నారుల ప్రాణాలతో చెలగాటమా?
- గార్లఒడ్డు ప్రాథమిక పాఠశాల వద్ద ప్రమాదకరంగా మారిన పాత భవనం -- వెంటనే కూల్చివేయాలని గ్రామస్తుల డిమాండ్



జఖ న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 20 2026: ఏన్కూరు మండల పరిధిలోని గార్లఒడ్డు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న పాత అంగన్వాడి భవనం గత కొన్ని సంవత్సరాల క్రితమే శిథిలావస్థకు చేరుకుంది. భవనం పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడడంతో అది ప్రమాదకరంగా మారింది. దీంతో చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అంగన్వాడి కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాలలోని మరో గదికి తరలించి అంగన్వాడి విధులు అక్కడే నిర్వహిస్తున్నారు.
అయితే, శిథిలావస్థలో ఉన్న పాత అంగన్వాడి భవనాన్ని మాత్రం ఇప్పటికీ తొలగించకుండా అలాగే వదిలేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలోనే ప్రమాదకరంగా ఉన్న ఈ భవనం వద్దకు చిన్నారులు ఆటలాడుతూ వెళ్లే అవకాశం ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు.
ఇటీవల కురుస్తున్న వర్షాల ప్రభావంతో భవనం గోడలకు పెద్ద పెద్ద నెర్రెలు ఏర్పడ్డాయని గ్రామస్తులు చెబుతున్నారు. గోడలు పూర్తిగా బలహీనపడటంతో ఏ క్షణంలోనైనా భవనం కూలిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల, అంగన్వాడి చిన్నారులు తెలియక ఆ భవనం సమీపానికి వెళ్లే అవకాశం ఉండటంతో ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.
వర్షాకాలంలో గోడలు మరింత బలహీనపడే అవకాశం ఉండటంతో భవనం ఒక్కసారిగా కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే అంగన్వాడి కేంద్రాన్ని వేరే గదికి మార్చిన అధికారులు, ఈ పాత భవనాన్ని కూల్చివేయడం లేదా పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు చేపట్టడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.
విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ శిథిల భవనాన్ని వెంటనే తొలగించాలని, ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తుగా చర్యలు తీసుకుని చిన్నారుల ప్రాణాలను కాపాడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ధర్మపురం బి ఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ కు, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు క్షమాపణ చెప్పిన ,గై తిరుపతి



సి.కే న్యూస్ జూలై 20 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మపురం గ్రామంలో ఊరు చివర ఉన్న భూమి పానాది తగాదాలలో మీడియా సమావేశంలో నేను అనగా గై తిరుపతిని ధర్మపురంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ రగోతంరెడ్డి పేరు పెట్టి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మా భూమి తగాదాలలో వీరు పాల్గొని నాకు వ్యతిరేకంగా ఉన్న వారి వైపు ప్యాకేజీ తీసుకొని మాకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ చేసినాను, ఆ మాటలు నిజం కాదు బి ఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అందరికీ క్షమాపణలు తెలియజేస్తున్నాను, నన్ను మీరు క్షమించగలరని బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముందు ఒప్పుకుంటున్నాను అని తెలిపి నేను తెలిసో తెలియకో అలా మాట్లాడినాను అని గై తిరుపతి అన్నారు.సమావేశంలో ధర్మపురం బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షులు...

- కల్మషం లేని వ్యక్తిత్వం.. ప్రజల మీలు కోరే మానవత్వం..
- మచ్చలేని నాయకత్వం..
- ప్రజలే తన కుటుంబంగా భావిస్తూ ప్రజాసేవలో ముందుకెళ్తు



సీకే న్యూస్ కొల్చారం నర్సాపూర్:మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ప్రతి గ్రామంలో యువత విభాగం అధ్యక్షులు యువతకు అన్ని రకాల ఆటలకు సంబంధించిన కిట్స్ అందజేస్తూ
తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మా సంతోష్ అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని.. ఉన్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము కొల్చారం మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తాతుక్కాపూర్ ఉపసర్పంచ్ ఆర్య రవీందర్ రంగంపేట ఉపసర్పంచ్ చిటికెల సురేష్

# చిమన్‌గూడ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం..

- గుడుంబా, అక్రమ మద్యం స్వాధీనం
- నిబంధనలు ఉల్లంఘించిన 14 ద్విచక్ర వాహనాలు సీజ్
- ఇచ్చోడా సీఐ సిహెచ్ రమేష్.



సి.కే న్యూస్ ఇచ్చోడ సర్కిల్ పరిధిలోని సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధి చిమన్‌గూడ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇచ్చోడ సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు.
కార్యక్రమంలో భాగంగా గ్రామంలో తనిఖీలు నిర్వహించగా, నలుగురు వ్యక్తుల వద్ద నుంచి 10 లీటర్ల గుడుంబా, 50 లీటర్ల గుడుంబా తయారీకి వినియోగించే బెల్లం ఊట, 3 క్వింటాళ్ల ఇప్పపూలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. అలాగే ఓ బెల్ట్ షాపుపై దాడి నిర్వహించి 3.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.
అదేవిధంగా 35 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయగా, రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు లేకపోవడం, నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్లు అమర్చడం, వాహన పత్రాలు లేకపోవడం వంటి ఉల్లంఘనలపై 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేసినట్లు సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు.
గ్రామాల్లో గుడుంబా తయారీ, విక్రయం, అక్రమ మద్యం విక్రయం, చట్ట విరుద్ధ కార్యకలాపాలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ సిహెచ్ రమేష్ కోరారు.
ఈ కార్యక్రమంలో ఎస్సైలు విక్రమ్, ఎల్ శ్రీకాంత్, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండలంలో చెక్కుల పంపిణీ



సి కె న్యూస్ కొల్చారం నర్సాపూర్:మెదక్ జిల్లాకొల్చారం మండలానికి ఐదు గ్రామాలకు ఏడుగురు లబ్ధిదారులకు రెండు లక్షల 24 వేల విలువ గల సీఎంఆర్ఫ్ చెక్కులను నేడు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఇట్టి సీఎంఆర్ఫ్ చెక్కులు మంజూరు కృషి చేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు చేతుల మీదుగా నర్సాపూర్లో మేడి లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరిగింది.
సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.
పేదల కోసం ప్రతిరోజు శక్తివంచన లేకుండా పనిచేస్తూ నర్సాపూర్ నియోజకవర్గంలోని పేదల పెన్నిధిగా ఆపద్బాంధవుడిగా ప్రజల కోసం పనిచేస్తున్న నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారికి ప్రచారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున మరియు సీఎంఆర్ లబ్ధిదారుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది

# భార్యపై భర్త కత్తితో దాడి



- ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో ఘటన.. తీవ్రంగా గాయపడిన మహిళ
- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.. కేసు నమోదు చేసిన పోలీసులు

జఖ న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 20 2026: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధిలోని ఎర్రబోడు తండాకు చెందిన భూక్య రాంబాబు, తన భార్య రజినిపై కత్తితో దాడి చేసిన ఘటన సోమవారం తీవ్ర కలకలం రేపింది. కుటుంబ కలహాలు ఈ ఘటనకు దారితీసినట్లు సమాచారం.
స్థానికుల వివరాల ప్రకారం, గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో రజిని తన పుట్టింటైన సాతానిగూడెం గ్రామంలో ఉంటోంది. ఇదిలా ఉండగా, గ్రామ సంఘం ద్వారా తీసుకున్న రుణం చెల్లించాలని సంఘ సభ్యులు ఒత్తిడి చేయడంతో రజినిని ఏన్కూరులోని ఎస్‌బీఐ బ్యాంకుకు తీసుకువచ్చారు.
ఈ విషయం తెలుసుకున్న భర్త రాంబాబు బ్యాంకు వద్దకు వచ్చి రజినితో వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. ఇదే సమయంలో, అంతకుముందు రజిని కుమార్తె తన తల్లిపై ఏన్కూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, విచారణ నిమిత్తం పోలీసులు రజినిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.
పోలీస్ స్టేషన్‌కు రజిని వెళ్లడాన్ని గమనించిన రాంబాబు పోలీస్ స్టేషన్ కు చేరుకుని తన వద్ద ఉన్న కత్తితో ఆమెపై దాడికి పాల్పడ్డాడు. రజిని ఎడమ భుజం, ఎడమ చేతి మణికట్టు భాగంలో కత్తితో పొడవడంతో తీవ్ర రక్తస్రావమైంది. బాధతో ఆమె కేకలు వేయగా, అక్కడున్న పోలీసులు, స్థానికులు వెంటనే స్పందించి ఆమెను ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.
ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆమెకు అక్కడ చికిత్స కొనసాగుతున్నట్లు సమాచారం.
ఘటనపై ఏన్కూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడికి గల పూర్తి కారణాలు, కుటుంబ వివాదాలపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్లో జరిగిన ఈ ఘటనతో ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## నాగులవంచలో హాస్టల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలుర వసతి గృహం నాగులవంచలో హాస్టల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు నిర్వహించారు ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వసతి గృహ సంక్షేమ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతి సౌకర్యాలను ఉపయోగించుకుని చదువులో రాణించాలని మన వసతిగృహంలో పదో తరగతిలో గత మూడు సంవత్సరాలుగా 100% ఫలితాలు తీసుకురావడం జరిగిందని ఈ సంవత్సరం కూడా 100% ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరినారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, మంచి అలవాట్లు నేర్చుకోవాలని ఉత్తమ ఫలితాలు సాధించాలని విశాలమైన గదులు అన్ని రకాల సౌకర్యాలు మెనూ ప్రకారం భోజనం ప్రతినెల విద్యార్థులకు వైద్య పరీక్షలు, మరియు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం సొంత పిల్లలుగా చూసుకుంటున్న వసతి గృహ సంక్షేమ అధికారి గారిని మరియు వారి సిబ్బందిని అభినందించారు
ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు సిబ్బంది దిలీప్, మహేందర్, వినయ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ూX= ను గడువులోగా పూర్తి చేయాలి: రాష్ట్ర ఇన్‌చార్జ్ దుద్దిళ్ల శ్రీనుబాబు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ూ×= ఇన్‌చార్జ్ దుద్దిళ్ల శ్రీనుబాబు సూచించారు. ఈ మేరకు చింతకాని మండల పరిధిలోని గాంధీనగర్ సర్పంచ్ ఓర్స్ వీరభద్రం నివాసంలో మధిర నియోజకవర్గ ూ×= ఇన్‌చార్జ్‌లు, సూపర్వైజర్లు, బీఎల్ఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
సమావేశంలో చింతకాని మండలంలోని 56 నుంచి 63 వరకు ఉన్న బూతుల్లో ూ×= పని ప్రస్తుతం 80 శాతం పూర్తైందని, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మిగిలిన పనులను వేగవంతం చేసి త్వరితగతిన 100 శాతం పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి బీఎల్ఏ పూర్తి బాధ్యతతో పనిచేసి మండలాన్ని ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు.లి
ఈ సమావేశంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్ ఐ ఆర్ ఇన్‌చార్జ్ మల్లెల అజయ్, మండల ఇన్‌చార్జ్ తిరుపతి యాదయ్య,మండల సూపర్వైజర్లు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ూX= కార్యక్రమంను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.సీతంపేట గ్రామంలో ూ×= కార్యక్రమం జరుగుతున్న తీరును గ్రామ కాంగ్రెస్ నాయకులు పరిశీలించి దీూా శ్రీనివాసరావు గారికి పలు సూచనలు చేసారు.
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల పానకాలరావు, కొత్తపల్లి బసవయ్య, బూత్ ఇంచార్జ్ కంచర్ల సైదులు, చంద్రకాని శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని, దీూా కి తగిన గుర్తింపు సర్టిఫికెట్ ఇచ్చి కి సహకరించాలని తెలిపారు

# సీజనల్ పరిస్థితులు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

- **ప్రస్తుత సీజనల్ పరిస్థితులపై సమీక్ష.**
- **కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై చర్చ.**
- **ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లపై సమీక్ష.**
- **తదుపరి కార్యాచరణ ప్రణాళిక మరియు బాధ్యతల కేటాయింపు.**
- **అధ్యక్షుల అనుమతితో ఇతర అంశాలు.**
- **ఋుతు సంబంధ పరిస్థితులు ఢ ఇతర అభివృద్ధి కార్యకలాపాలు సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్చార్జి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు , గద్వాల ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :
ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయం నందు ఋుతు సంబంధ పరిస్థితులు ఢ ఇతర అభివృద్ధి కార్యకలాపాలు సమీక్షా సమావేశంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి ఢ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు , కార్పొరేషన్ చైర్మన్ లు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు,అన్ని శాఖల అధికారులు సమీక్ష సమావేశంలో హాజరయ్యారు.

**ఈ సమీక్ష సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

పాలీహౌస్ మొక్కలను పెంచడానికి సబ్సిడీ ద్వారానే రైతులకు, అందించి గద్వాల జిల్లాలో ఎక్కువగా పాలీహౌస్ మొక్కలను పెంచుతున్నారు వాతావరణం పరిస్థితులకు బట్టి పెంచడం జరుగుతుంది కాబట్టి రైతులకు సబ్సిడీ ద్వారా మొక్కలు పెంచడానికి ప్రాధాన్యత కల్పించి అవకాశం కల్పించాలని కోరారు.

అగ్రికల్చర్ కన్నా హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలి ఆపిల్ మొక్కలను, వాతావరణం పరిస్థితి అనుకూలంగా వివిధ రకాల ఆపిల్ లను పండించడం జరుగుతుంది అని తెలపారు.

అదేవిధంగా అవకాడో, నీల సంబంధించిన మొక్కలను కూడా హార్టికల్చర్ లో పెంచడానికి ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించి సబ్సిడీ ద్వారా వారికి అందించి హార్టికల్చర్ రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలని తెలిపారు.

అలాగే రైతులకు ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా రైతులకు దశలవారీగా( వారబందీగా) నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం రైతులు నాట్లను నాటి నీటి కొరకు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి త్వరగానే నీటిని విడుదల చేసి రైతులకు నీళ్లు అందించాలని మంత్రిని కోరారు.

అదేవిధంగా అన్ని రంగాలపై సమస్యలు పైన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడడం జరిగింది.

మంత్రి , ఎమ్మెల్యే గారు చెప్పిన విషయాలపై స్థానికులంగా స్పందించి త్వరగానే పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామవరంలో సింగరేణి డిస్పెన్సరీ పునఃప్రారంభం.



వీకేసీఎంలో నాలుగు నూతన క్రేన్లను ప్రారంభించిన డైరెక్టర్ (పి,పి) కె. వెంకటేశ్వర్లు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 20:కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరంలో ఆధునిక సౌకర్యాలతో పునరుద్ధరించిన సింగరేణి డిస్పెన్సరీని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో డిస్పెన్సరీని ఆధునికీకరించి తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ మాట్లాడుతూ, ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డిస్పెన్సరీలో స్టాఫ్ నర్సును నిరంతరం అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన మందులు, వైద్య సేవలు ఎల్లప్పుడూ అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, రామవరం డిస్పెన్సరీ పునఃప్రారంభంతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనంతరం వీకేసీఎం లో నూతనంగా కొనుగోలు చేసిన నాలుగు క్రేన్లను డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ క్రేన్ల వినియోగంతో గని నిర్వహణ పనులు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా సాగడంతో పాటు భద్రతా ప్రమాణాలు, ఉత్పాదకత కూడా పెరుగుతాయని తెలిపారు. భారీ యంత్ర పరికరాల తరలింపు, నిర్వహణ పనులను సులభతరం చేయడంలో ఈ క్రేన్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆధునికీకరణకు నిరంతరం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వీకేసీఎం ప్రాజెక్టు అధికారి ఎం.వి. నరసింహారావు, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, డీజీఎం (ఐఈడీ) యోహన్, ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, రామవరం కార్పొరేటర్ కె. జమలయ్య, ఎస్వో టు జీఎం ఎం. గోవిందరావు, సీఎంఓఏఐ జనరల్ సెక్రటరీ ఉపేందర్, పర్సనల్ మేనేజర్ తిరుపతి, ఇన్‌చార్జ్ (సివిల్) కె. రాజారాం, మేనేజర్ (ఐటీజీ) శేషశ్రీ, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ హరీష్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ సాగర్, వైద్యాధికారులు, వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వెంచర్ లలో 10 % భూమి మోసాలు

- **సర్వే పూర్తయ్యే వరకు అమ్మకాలు బంద్ చేయాలి**
- **10% భూమి -- ప్రభుత్వ భూమి అప్పగించే వరకు ఎలాంటి కార్యకలాపాలకు అనుమతి లేదు**
- **కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ బాడీ ఏకగ్రీవ తీర్మానం**

షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి జూలై 20: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం: కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని సన్‌రైజ్ వెంచర్‌లో అనేక అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని గ్రామపంచాయతీ పాలకవర్గం తీవ్ర ఆరోపణలు చేసింది. గ్రామపంచాయతీకి చట్టబద్ధంగా రావాల్సిన 10 శాతం భూమిని ఇప్పటికీ అప్పగించకపోవడం, ప్రభుత్వానికి చెందిన ఒక ఎకరం ఒక గుంట భూమిని సర్వే చేసి గ్రామపంచాయతీకి అప్పగించకపోవడం, గ్రామ క్రీడా ప్రాంగణం రక్షణలో అధికారులు విఫలం కావడం వంటి అంశాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

“వెంచర్‌లో జరుగుతున్న అక్రమాలు అధికారుల కంటికి కనిపించడం లేదా? ప్రజల ఫిర్యాదులు చెవులకు వినిపించడం లేదా?” అని గ్రామపంచాయతీ సభ్యులు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించారు.

ఇలాంటి పరిస్థితుల్లో కూడా వెంచర్ యాజమాన్యం ప్లాట్ల విక్రయాలు, కొనుగోళ్లు మరియు ఇతర కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ సమావేశంలో పాలకవర్గం ఈరోజు ఏకగ్రీవంగా కీలక తీర్మానం చేసింది. గ్రామపంచాయతీకి రావాల్సిన 10 శాతం భూమిని పూర్తిగా అప్పగించే వరకు, ప్రభుత్వ భూమి ఒక ఎకరం ఒక గుంటకు సర్వే పూర్తి చేసి గ్రామపంచాయతీకి అప్పగించే వరకు, గ్రామ క్రీడా ప్రాంగణాన్ని రక్షించే వరకు సన్‌రైజ్ వెంచర్‌లో ఎలాంటి విక్రయాలు, కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు లేదా ఇతర కార్యకలాపాలు జరగకుండా వెంటనే నిలిపివేయాలని తీర్మానించింది.

అదేవిధంగా సంబంధిత అధికారులు వెంటనే సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని గ్రామపంచాయతీకి అప్పగించాలని, గ్రామపంచాయతీకి హక్కుగా రావాల్సిన 10 శాతం భూమిని పూర్తి స్థాయిలో ఇప్పించాలని పాలకవర్గం డిమాండ్ చేసింది.

అప్పటి వరకు సన్‌రైజ్ వెంచర్‌లో ఎలాంటి అమ్మకాలు, కొనుగోళ్లు, అభివృద్ధి పనులు లేదా ఇతర కార్యకలాపాలు



నిర్వహించకూడదని గ్రామపంచాయతీ బాడీ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సమావేశంలో స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమం లో సర్పంచ్ శాంతి నాయక్, ఉపసర్పంచ్ స్వప్న నాయక్, వార్డు సభ్యులు బిచ్య నాయక్, సంతోష్ నాయక్, వినోద్ నాయక్, లలిత నాయక్, శాంతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో పొరపాట్లకు తావివ్వొద్దు

- **నిజమైన ఓటర్లకు అన్యాయం జరిగితే సహించేది లేదు,**
- **ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం,**
- **ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి,**
- **బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్,**

షాద్ నగర్ నియోజకవర్గ సీ కే న్యూస్ ప్రతినిధి,జూలై 20: ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా బీఎల్ఓలు సంబంధిత అధికారులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్ సూచించారు నిజమైన ఓటర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం,బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ఫారాల్లో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు వారు మాట్లాడుతూ ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించి నమోదు చేయాలని అవసరమైన చోట కొత్త ఫొటోలను అతికించాలని తెలిపారు ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దుకోవడంతో పాటు అర్హులైన కొత్త ఓటర్ల నమోదుకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని పేర్కొన్నారు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు హక్కు ఉండాలని వారు స్పష్టం చేశారు ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఓట్లు ఉండటం చట్టవిరుద్ధమని తెలిపారు నిబంధనలకు విరుద్ధంగా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు కలిగి ఉంటే చట్టపరమైన చర్యలు జరిమానా శిక్షకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు నిజమైన ఓటర్ల హక్కులను కాపాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని వారు కోరారు

ఈ కార్యక్రమంలో బీఎల్ఓ మైలారం సుజాతతో,బీఆర్ఎస్ నాయకులు మైలారం దయానంద్,సుధాకర్ రెడ్డి, నర్సింలు,జగన్,పద్మారావు,అశోక్, వినీత్,తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాసం బోనాల ప్రారంభం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రొద్దుటూరు గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామములోని మహిళలందరూ బోనాలు ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగింపుగా బయలుదేరి ప్రొద్దుటూరు గ్రామంలోని పురాతన శివాలయం దగ్గరకు వెళ్లి పూజలు నిర్వహించి అక్కడ నుంచి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ ఆదిపరాశక్తి అమ్మవారు కొలువైయున్న ఆనంద నిలయంలో గ్రామ ప్రజలందరూ వైభవంగా ఆదిపరాశక్తి అమ్మవారికి గ్రామ మహిళలు ప్రజలందరూ బోనాలు సమర్పించారు అనంతరం అనంద నిలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి ప్రొద్దుటూరు గ్రామ పెద్దలు శ్రీ పెంట్యాల పుల్లయ్య గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టిప్పర్ యజమానులకు అసోసియేషన్ రూ.20 వేల ఆర్థిక సహాయం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 20,ఇల్లందు డివిజన్ టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్‌కు చెందిన రెండు టిప్పర్లు ఇటీవల రోడ్డు ప్రమాదాలకు గురికావడంతో ఆయా వాహనాల యజమానులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు.

కొత్తగూడెం లోతువాగు సమీపంలో ప్రమాదానికి గురైన టిప్పర్ (నెం. 5003) యజమాని వంకుడోత్ నవీన్‌కు, అలాగే ఏపీ 20 టీబీ 7976 నంబరు గల టిప్పర్ తడికలపూడి క్రాస్‌రోడ్డు వద్ద ప్రమాదానికి గురికావడంతో యజమాని జాటోత్ రాజ్‌కుమార్‌కు తలా రూ. 10 వేల చొప్పున, మొత్తం రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

టేకులపల్లి మండలం చుక్కలబోడు క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. నరసింహారావు, ఉపాధ్యక్షుడు బోడ మంగీలాల్ నాయక్, కార్యదర్శి ఎ. వెంకటేష్ బాధిత యజమానులకు ఈ సహాయాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో కుమార్, నవీన్, రాజ్‌కుమార్, గుమస్తా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షులు బానోత్ రూఫ్ సింగ్ ను సన్మానించిన ఎదుల్లపల్లి గ్రామ కమిటీ



సికే న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి జులై 20 మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బానోత్ రూప్సింగ్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎదుల్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కడుదూరి కుమార్ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దనసరి ముత్తయ్య ఉప సర్పంచ్ కంచర్ల జలంధర్ కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి మాజీ జడ్పిటిసి కారోజు రమేష్ మాజీ వైస్ ఎంపీపీ కొత్తగూడ కాడబోయిన జంపయ్య గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సూలఫ్ కాంప్లెక్స్ కు మరమ్మతులు,ఉప సర్పంచ్ రఫీ

జులై 20 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట పట్టణంలోని బస్టాండ్ లోని. సులప్ కాంప్లెక్స్ నిర్వహణ లోపం ఉన్నందున, చేగుంట ఉప సర్పంచ్ రఫీకి పరిస్థితులు వివరించగా, వారు వెంటనే స్పందించి, అక్కడికి చేరుకునీ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రిపేర్ గా ఉన్న సులాఫ్ కాంప్లెక్స్ వద్ద డోర్లు, మంచినీటి నల్లాలు, వంటి పరమతులను రిపేర్ చేయించడం జరిగింది, అందుకు బస్టాండ్ లో విధులు నిర్వహిస్తున్న, ప్రభుత్వ అధికారి, ప్రజలు, ఉప సర్పంచ్ రఫీని కృతజ్ఞతలు తెలిపారు,



## షిఫా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ & చిల్డ్రన్ హాస్పిటల్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని 2వ రైల్వే గేట్, సమీపంలో నూతనంగా షిఫా మల్టీ స్పెషాలిటీ & చిల్డ్రన్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గద్వాల లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.

నూతన షిఫా మల్టీ స్పెషాలిటీ & చిల్డ్రన్స్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది .

ఎమ్మెల్యేకు, చైర్పర్సన్కు డాక్టర్ యం.డి . షఫీక్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు .

ఎమ్మెల్యే హాస్పిటల్ లో ఆపరేషన్ థియేటర్, వైద్య పరికరాలను పరిశీలించారు.

అనంతరం డాక్టర్ షఫీ కుమార్తె జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. ఎమ్మెల్యే చిన్నారికి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది ...

ఎమ్మెల్యే మాట్లాడుతూ.....

గద్వాల ప్రాంతంలో దినదిన అభివృద్ధి చెందుతుంది కొత్త టెక్నాలజీ ప్రజలు వివిధ రకాల ఆరోగ్య సమస్యల పైన హైదరాబాద్ కర్నూల్ వంటి ప్రాంతాలకు వెళ్లి చికిత్సలు పొందేవారు. కానీ ఇప్పుడు గద్వాలలో అన్ని రకాల రోగాలకు సంబంధించిన హాస్పిటల్, ప్రజలకు అందుబాటులో ఎన్ని రకాల సౌకర్యాలు లభిస్తున్నాయి అని తెలపారు.

భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గం మీరు వ్యాపారం సంస్థ లో రావాలి గద్వాల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ నర్సింహులు యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్,మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,కౌన్సిలర్స్ బాబర్, రామలింగేశ్వర కాంప్లే, చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నరహరి శ్రీనివాసులు, పూడూర్ కృష్ణ, మహేష్, నరహరి గౌడ్, మాజీ ఆలయం కమిటీ ఛైర్మెన్ సతీష్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, గోవిందు, ఆనంద్ గౌడు, వెంకటేశ్వర్ రెడ్డి, బంగి సుదర్శన్, రిజ్వాన్, ప్రవీణ్, నాగేంద్ర యాదవ్, ధర్మ నాయుడు, గంట రమేష్, కొత్త గణేష్, వీరేష్ చిరు, షాషా,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు గాంధర్ల వెంకన్న గారిని పరామర్శించిన బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు..





సి కె న్యూస్ ప్రతినిధి ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లక్ష్మిపురం గ్రామ వాస్తవ్యులు గాంధర్ల వెంకన్న గారు హనుమకొండ లోని ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు హాస్పటల్ చేరుకొని వెంకన్న గారి ఆరోగ్య పరిస్థితులు డాక్టర్ గారిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.. అలాగే గాందర్ల వెంకన్న గారితో మాట్లాడి మనో ధైర్యాన్ని ఇచ్చారు..

## హృదయపూర్వక అభినందనలు తెలిపిన గ్రామస్తులు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :మొదటి ప్రయత్నంలోనే ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో అడ్వకేట్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించనున్న మల్దకల్ మండల నవ తెలంగాణ దినపత్రిక విలేఖరి నరహరి వెంకటేష్ గారి కుమార్తె నరహరి లక్ష్మీ ప్రసన్నకు గ్రామస్తులు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

మీ ప్రతిభ, కృషి మరెన్నో విజయాలకు నాంది కావాలని, న్యాయవృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు సేవ చేసే ఆదర్శ న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునమని తెలిపారు

# వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే రైతుల ఆదాయం పెరుగుతుంది...

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ఖమ్మంలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం
- విలువ ఆధారిత వ్యవసాయంతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి
- కొణిజెర్లను పారిశ్రామిక మండలంగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు 10 లక్షల ఎకరాలకు విస్తరణే లక్ష్యం
- దేశంలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్
- ప్రతి 10 వేల ఎకరాలకు ఒక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు లక్ష్యం
- సీడ్ గార్డెన్‌తో దేశానికే ఖమ్మం కేంద్రంగా మారుతుంది
- గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం

వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం స్థిరంగా పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్‌పర్సన్ నాదిర్ బి. గోద్రెజ్, గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.

అనంతరం ఫ్యాక్టరీలోని ఉత్పత్తి విభాగాలు, ఆయిల్ పామ్ గెలల ప్రాసెసింగ్ యూనిట్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థను పరిశీలించి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యవసాయానికి చిరునామాగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు హెవీ వాటర్ ప్లాంట్, థర్మల్ పవర్ స్టేషన్, నవభారత్ వంటి పరిశ్రమలు ఉండేవని, జిల్లా పునర్విభజన తర్వాత ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడుతోందన్నారు. పాలేరు జలాశయం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ, వైరా రిజర్వాయర్ ఈ ప్రాంత రైతాంగానికి జీవనాధారమని పేర్కొన్నారు.

రైతుల ఆదాయం పెరగాలంటే సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగు వైపు మళ్లడం అవసరమన్నారు. ఈ అంశాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సమగ్రంగా వివరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరాకు సుమారు రూ. 52 వేల వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఆయిల్ పామ్ సాగు నిలకడైన దిగుబడిని అందిస్తుందని చెప్పారు.

దేశంలో వంటనూనెల అవసరం ఎక్కువగా ఉన్నదని, దేశీయ ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల వంటనూనె దిగుమతుల కోసం రూ.1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు.

1991–92లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశ అవసరాలకు అనుగుణంగా దానిని 70 లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. 2023లో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.12 వేలుగా ఉండగా ప్రస్తుతం సుమారు రూ.23 వేలకు చేరడం రైతులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. వంట నూనెతో పాటు సౌందర్య సాధనాల పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను కూడా ఆయిల్ పామ్ ద్వారా అందించవచ్చని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో ఈ సమీకృత పరిశ్రమ ఏర్పాటవడం రైతులకు, యువతకు వరంగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పరిశ్రమ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగా అభినందించారు. గోద్రెజ్ యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు.

ఈ పరిశ్రమకు అవసరమైన రహదారి మౌలిక సదుపాయాలను టీజీఐఐసీ ద్వారా త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో మరిన్ని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పడి రైతులు పండించే పంటలకు స్థానికంగానే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. దీని వల్ల రైతుల ఆదాయం పెరగడంతో పాటు స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

ఈ సమీకృత ప్రాజెక్టులో సీడ్ గార్డెన్, మిల్లింగ్ యూనిట్, రిఫైనరీ వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు కావడం విశేషమన్నారు. భవిష్యత్తులో ఆయిల్ పామ్ విత్తనాల కోసం ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. 113 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ సమీకృత పరిశ్రమ గంటకు 60 నుంచి 120 టన్నుల గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. గోద్రెజ్ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, మిర్చి, పత్తి, వరి ఆధారిత పరిశ్రమలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సంస్థను కోరారు.

రైతులు వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి (+ణాఖా) సుమారు రూ.17 లక్షల కోట్లు ఉండగా, వ్యవసాయ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉండటం రైతుల ఆర్థిక పరిస్థితిని సూచిస్తోందన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వాణిజ్య పంటలు, విలువ ఆధారిత పరిశ్రమలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు.

ఇటీవల తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సాయం జమ చేశామని తెలిపారు. నాగార్జునసాగర్, కృష్ణా జలాలు, సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్, ఎన్కూరు--రాజీవ్ లింక్ కాలువల ద్వారా లభించే నీటిని వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో ఉద్యాన పంటల సాగును మరింత విస్తరించాలని సూచించారు.

కొణిజెర్ల మండలం భవిష్యత్తులో రాష్ట్రం లోనే ప్రముఖ పారిశ్రామిక మండలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు అందించే స్థాయికి ఈ కేంద్రం ఎదగాలని అన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై ప్రతి గ్రామంలో రైతులతో చర్చలు నిర్వహించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ ఆయిల్ పామ్ గెలల కొనుగోలు లో రైతులకు భాగస్వామిగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఆయిల్ పామ్ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత విస్తరించాయని, దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితమైన ఆయిల్ పామ్ సాగు, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రానున్న 2 నుంచి 3 సంవత్సరాల్లో దానిని 10 లక్షల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

దేశం వంటనూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలంటే సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవసరమని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని ఆయిల్ పామ్ సాగులో దాదాపు 90 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే జరుగుతోందన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు మూడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు పనిచేస్తుండగా, గోద్రెజ్ ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ నాలుగో ఫ్యాక్టరీ అని తెలిపారు.

దేశంలో ఇప్పటి వరకు ఆయిల్ పామ్‌కు ప్రత్యేక సీడ్ గార్డెన్ లేకపోవడం గమనార్హమని, గోద్రెజ్ సంస్థ మలేషియా భాగస్వామ్యంతో ఖమ్మంలో దేశంలోనే తొలి ఆధునిక సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. సీడ్ గార్డెన్‌తో పాటు పరిశోధన కేంద్రం, రైతులకు అవగాహన కల్పించే ప్రదర్శన విభాగాలు, శిక్షణా కార్యక్రమాలు, నాణ్యమైన నర్సరీల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు కూడా నేటి నుంచే శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.

ఈ సమీకృత ఆయిల్ పామ్ కేంద్రం రైతులకు అన్ని విధాలా ఉపయోగపడు తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల సందేహాల నివృత్తి, శాస్త్రీయ సాగుపై మార్గదర్శకాలు, నాణ్యమైన మొక్కలు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పురుగు మందులు, అవసరమైన సాంకేతిక సేవలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే ఎకరాకు 15 నుంచి 16 టన్నుల వరకు ఆయిల్ పామ్ గెలల దిగుబడి సాధించవచ్చని చెప్పారు. రాష్ట్రంలో త్వరలోనే మరో ఆరు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

ప్రస్తుతం నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో పంటల వైవిధ్యీకరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల దక్షిణ భారతదేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే ఉత్తమ ప్రత్యామ్నాయమని వివరించారు.

ఆయిల్ పామ్ రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న అనేక మంది రైతుల కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడి, వారిపిల్లలు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే స్థాయికి ఎదిగారని అన్నారు. ఇతర ఏ పంటతోనూ పోల్చలేనంత ఆదాయం ఆయిల్ పామ్ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. తాను కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతునేనని గుర్తు చేశారు.

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వ విధానమని తెలిపారు. ఏ జిల్లాలోనైనా 10 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు ఉంటే అక్కడే ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను పెంచాలని, అలాగే దిగుమతులపై సుంకాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందన్నారు.

ఆయిల్ పామ్ తోటల్లో కంది, పత్తి, పప్పు ధాన్యాలు వంటి అంతర పంటలను విజయవంతంగా సాగు చేయవచ్చని చెప్పారు. తద్వారా రైతులకు ప్రారంభ సంవత్సరాల్లోనే అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఖమ్మం జిల్లా దేశానికే స్ఫూర్తిగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి పరిశ్రమల ఏర్పాటు ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

గోద్రెజ్ సంస్థ మరో పరిశ్రమను కూడా ఖమ్మంలో ఏర్పాటు చేయాలనుకుంటే అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధే తెలంగాణ రైతుల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందని, ఖమ్మం జిల్లా దేశంలోనే ఆయిల్ పామ్ రంగానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్--2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసిందని తెలిపారు. ఆ విజన్‌కు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించామని, ప్రస్తుతం సుమారు 40 బిలియన్ డాలర్లుగా ఉన్న వ్యవసాయ రంగ ఆర్థిక విలువను 2047 నాటికి 400 బిలియన్ డాలర్లకు పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 3.36 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, గత మూడు సంవత్సరాల్లోనే 2 లక్షల ఎకరాల కొత్త విస్తీర్ణం ఆయిల్ పామ్ సాగులోకి రావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. గోద్రెజ్ సంస్థకు ఖమ్మం జిల్లాలో 113ఎకరాల భూమిని కేటాయించి, అవసరమైన అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దేశంలోనే తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం సాధ్యమైందన్నారు.

గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మెన్ నాదిర్ బి. గోద్రెజ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడం జాతీయ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

ఆయిల్ పామ్ సాగు విస్తరణలో మహిళలు మరింత చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రైతు కుటుంబాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగితే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం మరింత పెరిగి, దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యం వేగంగా నెరవేరుతుందని పేర్కొన్నారు.

గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ దేశ వ్యాప్తంగా ఆయిల్ పామ్ రంగంలో పని చేస్తోందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, దేశంలోని ప్రముఖ ఆయిల్ పామ్ సంస్థల్లో ఒకటిగా గోద్రెజ్ ఎదిగిందని తెలిపారు. భారత్ ఇప్పటికీ వంటనూనెల అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఆధారపడుతోందని, దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా నిలిచిందని కొనియాడారు.

తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఖమ్మం జిల్లాలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇదే ప్రాంగణంలో త్వరలోనే ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమీకృత ప్రాజెక్టు ద్వారా 700 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు.

నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కల ఉత్పత్తి కోసం ఖమ్మంలోనే సీడ్ గార్డెన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు మెరుగైన నాణ్యత గల నాట్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆయిల్ పామ్ సాగు మరింత విస్తరించేందుకు సంస్థ కృషి చేస్తుందని చెప్పారు.

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ అంజనాపురంలో సమీకృత ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గత 30 సంవత్సరా లుగా ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుకుంటూ వచ్చారని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభమై, నేడు పూర్తై ప్రారంభోత్సవం జరగడం ఈ ప్రాంత ప్రజల కల సాకారమైన రోజుగా అభివర్ణించారు.

గోద్రెజ్ సంస్థ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫ్యాక్టరీలో ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంత యువత ప్రతిభావంతులు, నైపుణ్యం కలిగిన వారని, వారికి ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సర్పంచ్ లు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయిల్ పామ్ రైతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు నిర్మిద్దాం వర్షపు నీటిని సంరక్షిద్దాం

- కొత్తూరు ఎంపీడీవో సిహెచ్ అరుంధతి
- తడి,పొడి చెత్తను వేరు చేయాలి
- మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి
- ఇంకుడు గుంతలు,కంపోస్ట్ యాడ్ ను ప్రారంభించిన ఎంపీడీవో అరుంధతి,సర్పంచ్ నరసింహారెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి జులై 20 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మల్లాపురం గ్రామపంచాయతీ లో ఇంకుడు గుంతలు భూగర్భ జలాలు పెంపొందించి భవిష్యత్ తరాలకు భరోసానిచ్చేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయిస్తున్నామని ఎంపీడీవో సిహెచ్ అరుంధతి అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతలు వర్షపు నీటిని వృధా కాకుండా భూమి లోకి పంపడం వల్ల వేసవిలో నిటి సమస్య తలెత్తకుండా భూగర్భ జలాలు , పెంపొందించడం గురించి ఇంకుడు గుంతలు నిర్మించాలి అనే సర్పంచి అన్నారు వ్యర్థాల ఉత్పత్తి కంపోస్టు తయారీకోసం ఏర్పాటుచేసిన కేంద్రాన్ని పరిశీలించి ఎంపీడీవో అరుంధతి తో కలిసి సర్పంచ్ ప్రారంభించారు.అలాగే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇంట్లో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే చెత్తను ఇంట్లోనే వేరు చేసి బుట్టల ద్వారా గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని వారు సూచించారు.చెత్తను సేకరించి ట్రాక్టర్ ద్వారా మల్లాపూర్ డంపు యార్డు వద్ద పొడి చెత్తలోని డబ్బాలు, అట్టముక్కలు,ఇతర వస్తువులను డీఆర్సీసీకి తరలించాలన్నారు.తడి చెత్తను స్థానికంగా ఉన్న వర్మికంపోస్టు పిట్స్ ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చాలన్నారు.పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ప్రతి ఇంటి నుంచి చెత్తను కార్మికులు తప్పకుండా సేకరించి వంద శాతం సెగ్రిగేషన్ చేయాలని వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సుహాసిని,ఎంపీఓ కృష్ణ కాంత్ రెడ్డి,సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి,ఉప సర్పంచ్ స్వరూప,సెక్రటరీ విక్రం రెడ్డి, వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్, సురేందర్ రెడ్డి,వరుణ్ గౌడ్,చిర్ర ప్రశాంత్, సంతోష,నాయకులు పాపిరెడ్డి,పెంటా రెడ్డి,దామోదర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,విట్టల్ రెడ్డి,కమల్ రెడ్డి,చిర్ర సుదర్శన్,చిర్ర యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల ఉక్కుపాదం

- ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు స్వాధీనం
- పరిశీలన అనంతరం కేసులు నమోదు చేసే అవకాశం



**పాలకుర్తి/తొర్రూరు (సి కే న్యూస్) :** అక్రమ వడ్డీ వ్యాపారాలపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు మరోసారి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తొర్రూరు సర్కిల్ పరిధిలోని తొర్రూరు, దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల్లో పలువురు అక్రమ వడ్డీ వ్యాపారుల నివాసాలు, కార్యాలయాలపై పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెద్దఎత్తున ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు, అప్పులకు సంబంధించిన పత్రాలు, ఇతర కీలక రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విచారణలో అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహించినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అత్యధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను వేధించే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు. బాధితులు భయపడకుండా పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్రమ వడ్డీ వ్యాపారాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, చట్టవిరుద్ధంగా అప్పులు ఇచ్చే వ్యక్తుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. బాధితులకు అవసరమైన రక్షణతో పాటు చట్టపరమైన సహాయం అందిస్తామని తెలిపారు.

## పెంజర్ల గ్రామా అభివృద్ధి నా యొక్క కృషి

- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- పెంజర్ల లో సిసి రోడ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ జగన్



**షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి జులై 20 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో కాంగ్రెస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో ఎమ్మెల్యే నిధుల నుండి రూ.ఏడు లక్షలతో గ్రామపంచాయతీ నుండి హనుమాన్ టెంపుల్ వరకు సిసి రోడ్ పనులను సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి భారతమ్మ,కటికే మైబూజి, గ్రామస్తులు డీలర్ రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాల రమేష్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,కాంగ్రెస్ నాయకులు మామిడి అర్జున్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ఆకనపల్లి సహదేవ్,డి బుచ్చయ్య,కే పెంటాజి, గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగానే ఎల్‌నినోను ఎదుర్కోవాలి....

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- క్షేత్రస్థాయి పరిస్థితుల అధ్యయనానికే జిల్లా సమీక్షా సమావేశాలు
- అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టాలి
- వర్షపాతం లోటుపై ప్రతి రైతుకు స్పష్టమైన సమాచారం చేరాలి
- గతేడాది--ఈ ఏడాది నీటి లభ్యతపై నివేదిక విడుదల చేయాలి
- నాగార్జునసాగర్, పాలేరు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు లేదు
- త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులను ముందుగానే సిద్ధం చేయాలి
- రైతు వేదికల ద్వారా వాస్తవ పరిస్థితులను వివరించాలి
- బోర్ల ఆధారంగా నీటి అధిక అవసరమున్న పంటలు వేయొద్దు
- రాజీవ్ లింక్ కాలువ ద్వారా నీటి తరలింపుపై వెంటనే నివేదిక ఇవ్వాలి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను శాస్త్రీయ అంచనాలు, క్షేత్రస్థాయి వాస్తవాలు, శాఖల సమన్వయంతోనే సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎల్‌నినో పరిస్థితులు, వర్ష పాతం, త్రాగునీటి లభ్యత, సాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల ప్రణాళికలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్ ఎల్‌నినో పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. జూలై 15 నాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 35 శాతం వర్షపాతం లోటు నమోదైందని, రైతులు ప్రస్తుతం పత్తి అధికంగా సాగు చేశారని, వర్షాలు వస్తే వరి పంట వేద్దామని చూస్తున్నారని, భూగర్భ జలాలు గలవారు వరి పంట సాగుకు ముందుకు వెళ్తున్నారని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ భూగర్భ జలాలు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రాబోయే రెండు నెలల్లో మరింత తగ్గిపోతాయని, రైతులు ఎవరు వరి పంట సాగు చేయవద్దని ఆయన కోరారు.

క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే జిల్లాల్లో సమీక్షా సమావేశాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి పారుదల, ప్రణాళిక, వ్యవసాయ, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు కార్యాచరణను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం లోటు ఎంత, దాని ప్రభావం ఏమిటనే అంశాలపై ప్రతి రైతుకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సరైన నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం వద్ద ఉన్న వాస్తవ సమాచారం క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

గత ఏడాది, ఈ ఏడాది నీటి వనరుల లభ్యత, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితిపై వివరాలతో ప్రణాళిక శాఖ సమగ్ర నివేదిక సిద్ధం చేసి మీడియాకు, క్షేత్రస్థాయి అధికారులకు, రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించిన మేరకు రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు ఎలా వినియోగించుకోవచ్చో అన్ని సాంకేతిక అవకాశాలను పరిశీలించి తక్షణమే సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వర్షపాతం పరిస్థితులు, నీటి వనరుల లభ్యత, భూగర్భ జలాల పరిస్థితిపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతను బట్టి మాత్రమే రైతులు పంటల ఎంపిక చేసుకునేలా క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు వచ్చే పరిస్థితి లేదని, పాలేరు ఆయకట్టుకు కూడా సాగునీరు అందుబాటులో ఉండదని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. వాస్తవ పరిస్థితులను దాచకుండా అధికారులు నేరుగా రైతులతో మాట్లాడాలని సూచించారు.

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా త్రాగునీటి వనరులు సరిపోని పరిస్థితి ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ వనరులను గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే ఒక సంవత్సరం త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.

భూగర్భ జలాల లభ్యత ఆధారంగా మాత్రమే పంటల ప్రణాళిక రూపొందించాలని, వరి వంటి నీటి అధిక అవసరమున్న పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు. పెసర, మినుములు, కందులు, అలసంద, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను మాత్రమే రైతులు సాగు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశము ఉన్నందున బోర్ల ఆధారంగా వరి సాగు చేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాలు, భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కూడా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిందని, నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇటువంటి తీవ్రమైన కరువు పరిస్థితులు దాదాపు 150 సంవత్సరాలకు ఒకసారి సంభవించే అవకాశం ఉన్నందున ప్రతి మండల స్థాయి అధికారి అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశముందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో విద్యుత్ సరఫరా పై కూడా ప్రభావం పడే అవకాశముందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో బోర్లపై ఆధారపడి నీటి అధిక అవసరమున్న పంటలను సాగు చేయకుండా రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.

రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. అధికారులు మౌనంగా ఉండకుండా వాస్తవ పరిస్థితులను రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని, సమాచార ప్రసారంలో సమర్థవంతమైన విధానాన్ని అవలంబించాలని సూచించారు. నీటి లభ్యత లేని పరిస్థితుల్లో వరి సాగు చేస్తే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఏమీ చేయలేదనే పరిస్థితి రాకుండా ముందుగానే స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. నీటి లభ్యత లేని పరిస్థితుల్లో వరి సాగు చేస్తే అది పూర్తిగా రైతుల సొంత బాధ్యతేనని స్పష్టమైన సందేశం క్షేత్రస్థాయిలో చేరాలని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాధ్యమైనన్ని ప్రాంతాల్లో గోదావరి బ్యాక్‌వాటర్‌ను ఎత్తిపోసి చెరువులను నింపేందుకు అవసరమైన మోటార్లు, విద్యుత్ సదుపాయాలు ఏర్పాటు చేసి ఇంజినీర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ప్రస్తుతం గోదావరి నీటిని వినియోగించి చెరువులను నింపగలిగితే వచ్చే వేసవి వరకు త్రాగునీటి అవసరాలను తీర్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఖరీఫ్‌లో సాగునీటికి నీరు అందుబాటులో లేని పరిస్థితుల్లో రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు ఎలా వినియోగించాలనే అంశంపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ప్రస్తుతం వైరా, లంకా సాగర్ జలాశయాలను త్రాగునీటి అవసరాల కోసమే నింపుతున్నా మని, పాలేరు జలాశయంలో కూడా సెప్టెంబర్-2026 వరకు మాత్రమే తాగునీటి నిల్వలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి నీటిని పాలేరు జలాశయానికి తరలించే అవకాశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని ఆయిల్‌పామ్ సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాబోయే మూడు నెలల పరిస్థితులకే పరిమితం కాకుండా కనీసం ఒక సంవత్సరం కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

ప్రతి మండలానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ, వ్యవసాయ, నీటిపారుదల, భూగర్భ జలాల, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో స్థానిక సమాచారాన్ని విశ్లేషించి మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.

ప్రతి మండలంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి మండలానికి సంబంధించిన ధృవీకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, జిల్లా స్థాయిలో సమగ్ర కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి వర్షపాతం, త్రాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూలై 31వ తేదీ వరకు జిల్లాలో పప్పు ధాన్యాలు, అలసంద, కందులు, పెసర వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు జరిగేలా గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటికి ఉన్న అవకాశాలపై స్పష్టమైన సమాచారాన్ని సిద్ధం చేయాలని సూచించారు. సొంత బోర్లు ఉన్న రైతుల వివరాలను సేకరించి, ముఖ్యంగా సత్తుపల్లి ప్రాంతంలో అధికంగా వరి సాగు జరుగుతున్నందున అక్కడ ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని తెలిపారు.

అన్ని ప్రాంతాల్లో వరి సాగును నిరుత్సాహ పరుస్తూ కూరగాయల సాగును కూడా ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన విత్తనాలను ఇప్పటికే సిద్ధంగా ఉంచామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పూర్తి సమాచారం అధికారులకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న అన్ని ఎత్తిపోతల ద్వారా నీటి సరఫరా త్రాగునీటి అవసరాల కోసమేనని, సాగునీటి కోసం కాదనే విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని సూచించారు.

ఆగస్టు 1వ తేదీ నుండి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ ఏడాది అదనంగా 8 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు వచ్చారని, మరో 5 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటల విస్తరణ లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు.

కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేకపోవడం, భూగర్భ జలాలు కూడా వేగంగా తగ్గిపోతున్న పరిస్థితిని క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిగా వివరించి, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటల ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు, జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ తెలంగాణ జలసిరి, ఎల్ నినో సూపర్ స్థితిలో తీసుకునే చర్యలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్‌వో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఉమ్మడి ఖమ్మం జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ నగర్ భూములపై రక్షణకై రిలే నిరాహార దీక్ష



పటాన్చెరు(రామచంద్రపురం), జులై 20(సీకే న్యూస్ ప్రతినిది): పటాన్చెరు నియోజకవర్గం విద్యుత్ నగర్, న్యూఎంఐజి కాలనీ సొసైటీకి చెందిన భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని ఆరోపిస్తూ, వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాలనీ సభ్యుడు గుండాల ముఖేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం విద్యుత్ నగర్ వాటర్ ట్యాంక్ మెయిన్ సెంటర్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు.
ఈ సందర్భంగా గుండాల ముఖేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ నగర్ ఎంఐజీ ఫేజ్--2 కాలనీ 2000 సంవత్సరంలో సుమారు 125 ఎకరాల విస్తీర్ణంలో బీహెచ్ఈఎల్ కో-ఆపరేటివ్ ఎంప్లాయీస్ హౌసింగ్ కాలనీగా ఏర్పాటైందని తెలిపారు. ప్రస్తుతం కాలనీలో సుమారు 1,924 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని చెప్పారు.
కాలనీ ఏర్పడినప్పటి నుంచి కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పడి ఇప్పటివరకు ఐదుసార్లు ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. అయితే ఈ కాలంలో సొసైటీకి చెందిన విలువైన భూములను తక్కువ ధరలకు లీజు పేరుతో ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలకు అప్పగించారని ఆరోపించారు. లీజుల పేరుతో కాలనీ ఆస్తులను శాశ్వతంగా కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.
కాలనీ ఏర్పడి 26 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఫైనల్ లేఔట్ రాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. కాలనీకి కేటాయించాల్సిన 10 శాతం కమ్యూనిటీ భూమి అందుబాటులో లేకపోవడం వల్లే ఫైనల్ లేఔట్ పెండింగ్‌లో ఉందని కాలనీవాసులు చెబుతున్న విషయాన్ని గుర్తు చేశారు.
భవిష్యత్ తరాల అవసరాల కోసం వినియోగించాల్సిన ఖాళీ స్థలాలను సొసైటీ నిర్వాహకులు ఇష్టానుసారంగా లీజుల పేరుతో ఇతరులకు అప్పగించడం వల్ల కాలనీ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, సహకార శాఖలతో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ జరిపి, కాలనీ భూముల అసలు స్థితిగతులు, లీజుల వివరాలు, ఆర్థిక లావాదేవీలు, భూముల వినియోగంపై పూర్తి సమాచారాన్ని కాలనీవాసులకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.
అదేవిధంగా, విచారణ పూర్తయ్యే వరకు సొసైటీ ఎన్నికలను నిర్వహించవద్దని, భూముల వ్యవహారంలో పూర్తి పారదర్శకత తీసుకొచ్చిన అనంతరం మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని గుండాల ముఖేష్ రెడ్డి కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతి



పటాన్చెరు(రామచంద్రపురం), జూలై 19(సీకే న్యూస్ ప్రతినిది):పటాన్చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బావర్చి హోటల్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందింది.
పోలీసుల వివరాల ప్రకారం, సుమారు 45 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని మహిళ రోడ్డు ప్రమాదానికి గురికాగా, అత్యవసర సేవలైన 108 అంబులెన్స్ ద్వారా తెల్లవారుజామున ఉదయం 5 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.
వైద్యులు ఆమెకు వెంటనే అత్యవసర చికిత్స అందిస్తూ ఇంట్యూబేషన్, సీపీఆర్ నిర్వహించి, పలుమార్లు ఇంజెక్షన్లు ఇచ్చినా ఫలితం లేకపోయింది. అనంతరం ఉదయం 7:30 గంటలకు ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.
మృతురాలి కుడి మోచేయి,ఎడమ పాదంపై గాయాలు ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఘటనకు సంబంధించి ఎంఎల్సీ కేసు నమోదు చేశారు.మృతురాలి ఆచూకీ తెలిసిన వారు రామచంద్రాపురం ఎస్సై యాదగిరిని సంప్రదించాలని పోలీసు తెలిపారు.

## బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి...

**డా.సునీల్ కుమార్,మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్**



పెబ్బేరు జూలై20 (సి కే న్యూస్) 14 నుంచి 15 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి అని డా.సునీల్ కుమార్,మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్ సూచించారు.పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 నుంచి 15 ఏళ్లలోపు బాలికలకు వ్యాక్సిన్ అందించారు.హెచ్‌పీవీ వ్యాక్సిన్ సర్వైకల్ క్యాన్సర్ నివారణలో అత్యంత ప్రభావవంతమైనదని వైద్య సిబ్బంది తెలిపారు.ఈ వ్యాక్సిన్ సర్వైకల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని, పెబ్బేరు పీహెచ్‌సీ, ఆస్పత్రిలో అందుబాటులో ఉందని వైద్యులు తెలిపారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ, పార్వతి, స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్,ఫార్మ్ ఆఫీసర్ కుమారి,ఏఎన్ఎం శారద, లావణ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించిన అధికారులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే, దరఖాస్తుల పరిశీలన, అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో నమోదు చేయడం, అభ్యంతరాలు మరియు మార్పులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం వంటి అంశాలపై అధికారులు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, బీఎల్ఓ సూపర్వైజర్, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ చైర్మన్ దశదిన కర్మ



సీకే న్యూస్ కొల్చారం నరసాపూర్ :మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామ నివాసి అయిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ కీర్తిశేషులు
బోమ్మడ బోయిన మల్లేశం యాదవ్ గారి దశదిన కర్మకు హాజరైన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ గారితో పాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వారి కి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించడం జరిగింది వారి కుమారుడు రంగంపేట పిఎసిఎస్ సీఈవో నవీన్ యాదవ్ గారిని ఏమి బాధపడొద్దు అన్ని రకాల మేమున్న కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్చారం మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి రంగంపేట పిఎసిఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ రాజు రంగంపేట గ్రామ వార్డు సభ్యులు వెంకట్ గౌడ్ కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం వార్డు సభ్యులు ఎంబరి మల్లేశం. తోషా నవీన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముఖ్యంగారి గారి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి నాగరాజు నాయకులు జనార్ధన్ రెడ్డి ఆగం గౌడ్ రవీందర్ నాయక్ వసూరం తాండగ్రామ ఉపసర్పంచ్ సుధాకర్ నాయక్ నాయకులు సుధీర్ రెడ్డి హరీష్ వర్ధన్ చక్రవర్తి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొణిజర్లలో గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మత్కేపల్లి మార్కెట్ కమిటీ ప్రతినిధులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం అంజనాపురంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉ ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మదుపల్లి భాస్కర్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున,గాంధీనగర్ ఉపసర్పంచ్ వంగూరు రమేష్, తాళ్లూరి రమేష్, నెల్లూరి కోటేశ్వరరావు, కొల్లి సీతయ్య,తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించి, ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన యంత్రాలు, ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ విధానం, ఉత్పత్తి ప్రక్రియ, రైతులకు అందించే సేవలు మరియు పరిశ్రమ నిర్వహణపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశ్రమ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని వారు అభిప్రాయపడ్డారు.

## శ్రీ మహంకాళి ఆలయంలో వైభవంగా పసుపు అభిషేకాలు: విజయవంతం చేయాలని పిలుపు!



జులై 20 (సీ కే న్యూస్) చేగుంట :మెదక్ జిల్లా, చేగుంట పట్టణ కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో లోక కళ్యాణార్థం అమావాస్య, మంగళవారాలను పురస్కరించుకుని శ్రీ మహంకాళి అమ్మవారికి 21 రకాల పసుపులతో విశేష అభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చేగుంట మండల ప్రజలు, రైతులు, అన్నదాతలు అందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పొరండ్ల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ వారాహి గుప్త నవరాత్రులు జరుగుతున్న నేపథ్యంలో.. భక్తుల పాపాలను భస్మం చేసే 'ధూమ్ర వారాహి' (ఆరవ రోజు) ధూమ్ర వర్ణ రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ పవిత్ర నవరాత్రి మహోత్సవాల్లో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని అర్చకులు రాఘవేంద్ర శర్మ పిలుపునిచ్చారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అంబటి ప్రభాకర్ నియామకం

- ప్రభాకర్ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం
- ఈ పదవి నాపై మరింత బాధ్యతను పెంచింది
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శాయశక్తులా కృషి చేస్తా
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న గారికి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారికి, జిల్లా కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులు నర్సింహా రెడ్డి గారికి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి గారికి, నియోజకవర్గ,మండల ముఖ్య నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంబటి ప్రభాకర్



షాద్నగర్ నియోజకవర్గం సి.కే న్యూస్ ప్రతినిధి జులై 20 :
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు మండల సీనియర్ నాయకులు... రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. సుదీర్ఘకాలంగా పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నూతన పదవి తనపై మరింత బాధ్యతను పెంచిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. నన్ను గుర్తించి ఈ కీలక పదవిని ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్న గారికి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి గారికి, జిల్లా కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులు నర్సింహా రెడ్డి గారికి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి గారికి, నియోజకవర్గ మండల ముఖ్య నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంబటి ప్రభాకర్ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ మడేలయ్య స్వామి ఉత్సవాలు ఘనంగా,



జూలై 20 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండలం చందాయి పేట్ గ్రామంలో రజకులు స్థానిక చెరువు లొ గల దేవాలయం వద్ద రజకులంతా తమ కులదైవమైన శ్రీ మడేలయ్య స్వామి ఉత్సవాలను సోమవారం వైభవంగా నిర్వహించారు.
తొలుత గ్రామం లోని రజక వాడ నుంచి భక్తులంతా సామూహిక బోనాలతో ఊరేగింపుగా తరలివెల్లి గ్రామం లోని శ్రీ పెద్ద పోచక్క తల్లిని దర్శించుకొని బోనాలను సమర్పించారు.
అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం శ్రీ కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఆ తర్వాత గ్రామ చెరువు లోని శ్రీ మాడేలయ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అమ్మవారి దర్శించుకోవడానికి వచ్చిన స్థానిక సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా, ఉప సర్పంచ్ నాగేష్ గుప్తాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూలా మల, శాల్వా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రజకులు పాల్గొన్నారు.

# వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ యాత్రలో రోడ్డు ప్రమాదం

**ఒకరు మృతి.. ఐదుగురికి తీవ్ర గాయాలు**

జఖ న్యూస్ ప్రతినిధి :మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ తన మిత్రులతో కలిసి అరుణాచలం యాత్రకు వెళ్లిన సందర్భంగా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.
తమిళనాడులోని అరుణాచలం సమీపంలోని తిరువణ్ణామలై ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది.
గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, మృతుడు మరియు క్షతగాత్రుల వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.





## 'టాక్సిక్' నషా.. డబుల్ డోస్!

రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న పాన్-వరల్డ్ చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. ఇప్పటికే యశ్ -కియారా అద్వానీలపై చిత్రీకరించిన తొలి పాట 'తబాహీ' జూలై 8న విడుదలై ఇంటర్నెట్‌ను షేక్ చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రేజ్ చల్లారకముందే.. మేకర్స్ రెండో పాటను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ కొత్త పాటలో యశ్ సరసన తారా సుతారియా సందడి చేయనుందని, తనిష్క్ బాగ్చి, ఫహీమ్ అబ్దుల్లా, అర్సాన్ నిజామీ కాంబినేషన్‌లో సిద్ధార్థ్ బస్రూర్ పాటను ఆలపించారని టాక్. విశేషమేమిటంటే.. 'కేజీఎఫ్'లోని 'గలీ గలీ' పాట తర్వాత యశ్ - తనిష్క్ బాగ్చి మళ్లీ కలవడం ఇదే. పైగా 'సైయారా' టైటిల్ ట్రాక్‌తో ఫహీమ్, అర్సాన్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా క్రేజ్ సొంతం చేసుకున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్‌తో కలిసి యశ్ సొంత సంస్థ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ ఈ హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మిస్తోంది. నయనతార, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి, కియారా, తారా ఇలా ఐదుగురు హీరోయిన్లతో పాటు అక్షయ్ ఒబెరాయ్, సుదేవ్ నాయర్, బాలాజీ మనోహర్, అమిత్ తివారీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంతర్జాతీయ నటులు డారెల్ డి'సిల్వా, కైల్ పాల్, బీట్రిజ్ టౌఫెన్‌బాచ్ కూడా ఇందులో భాగమయ్యారు. ఇక తాజా సమాచారం ప్రకారం.. ఆగస్టు 8న బెంగళూరులో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించి ట్రైలర్ విడుదల చేయనున్నారట. కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించిన ఈ సినిమా.. భారీ అంచనాల మధ్య ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## హాట్ స్టార్!


నుపూర్ సనన్

## "40 ఏళ్లకే విరక్తి.. భార్యే నా శక్తి: మాధవన్"



'సఖి' సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన తమిళ సీనియర్ హీరో ఆర్. మాధవన్.. 'రంగ్ దే బసంతి', 'త్రీ ఇడియట్స్'వంటి ఆణిముత్యాలతో జాతీయస్థాయిలో గుర్తింపు సంపాదించారు. అలాంటి నటుడు ఓ దశలో సినిమాలపైనే ఆసక్తి కోల్పోయానంటూ చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 'నాకు 40 ఏళ్ల వయసు వచ్చేసరికి సినిమాలపై పూర్తిగా ఇంట్రెస్ట్ పోయింది. కొత్త కథల గురించి ఆలోచించడం కూడా మానేశాను. కానీ నా భార్య సరిత నన్ను వదల్లేదు. మళ్లీ సినిమాలపై దృష్టి పెట్టమని ఎంకరేజ్ చేసింది. ఆమె ఇచ్చిన ధైర్యంతోనే తిరిగి బిజీ నటుడిగా మారాను' అని మాధవన్ చెప్పుకొచ్చారు. నట జీవితంలో ఎదురైన ఆ సంక్షోభం నుంచి తనను బయటపడేసింది తన జీవిత భాగస్వామేనని ఆయన బహిరంగంగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అన్నట్టు మాధవన్ నట ప్రస్థానం కూడా ఆసక్తికరమే. నటుడిగా మారకముందు ఆయన పబ్లిక్ స్పీకింగ్ ట్రైనర్‌గా పనిచేశారు. టెలివిజన్ సీరియల్స్, యాడ్స్ ద్వారా కెరీర్ ప్రారంభించి.. అంచెలంచెలుగా ఎదిగి హీరో స్థాయికి చేరుకున్నారు. సహజ నటనతో, సున్నితమైన భావోద్వేగాలను అలవోకగా పలికించే శైలితో అప్పట్లో యువతలో ఆయనకు విపరీతమైన క్రేజ్ ఉండేది. వయసు మీద పడుతున్నా.. వైవిధ్యమైన పాత్రలతో ఇప్పటికీ ప్రేక్షకులను మెప్పిస్తుండటం మాధవన్ ప్రత్యేకత.

## సోషల్ మీడియా వద్దు.. నా డాగ్ అకౌంటే ముద్దు!

మలయాళ భామ ఐశ్వర్య లక్ష్మికి తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. ప్రస్తుతం 'గట్టా కుస్తీ-2' విజయోత్సాహంలో ఉన్న ఈ ముద్దుగుమ్మ.. వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా మారింది. బాలీవుడ్ ఎంట్రీతో పాటు రెండు వెబ్ సిరీస్‌లు, ఫిమేల్ లీడ్‌గా ఓ తమిళ చిత్రం కూడా ఆమె చేతిలో ఉన్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. 'నాకు కామెడీ సినిమాలంటే చాలా ఇష్టం. కామెడీ సీన్స్‌లో నటించాలనే కోరిక కూడా బలంగా ఉంది. కానీ కామెడీ పండించడంలో నేను ఇంకా మెరుగవ్వాలి. కచ్చితంగా అవుతాను' అని ఆత్మవిశ్వాసంతో చెప్పింది. అయితే సోషల్ మీడియా విషయంలో మాత్రం ఆమె పూర్తి భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేసింది. 'సోషల్ మీడియా అంటేనే నెగిటివిటీ. అక్కడ నేను సురక్షితంగా ఉన్నాననే భావన నాకెప్పుడూ కలగలేదు. ఓ సందర్భంలో నా ఫొటోలను మార్ఫ్ చేసి ట్రోల్ చేశారు. అందుకే మళ్లీ సోషల్ మీడియాలోకి రావాలనే ఆలోచనే లేదు' అని కుండబద్దలు కొట్టింది. మరి సినిమా అప్‌డేట్స్ ఎలా చూస్తారన్న ప్రశ్నకు ఆమె ఇచ్చిన సమాధానం నవ్వులు పూయిస్తోంది. 'నా పెంపుడు కుక్కకు ఓ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ఉంది. ఆ ఎకౌంట్ ద్వారానే అన్ని అప్‌డేట్స్ ఫాలో అవుతాను' అని ఐశ్వర్య చెప్పడం విశేషం. ట్రోలింగ్ బాధలపై ఓ హీరోయిన్ ఇంత నిర్మొహమాటంగా మాట్లాడటం నెట్టింట చర్చనీయాంశంగా మారింది.



## అట్లీ 'రాకా'కు.. సిరి కలిసొచ్చేనా!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ -స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రాకా'పై సినీ వర్గాల్లో విపరీతమైన బజ్ నడుస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్టులో తెలుగు నటి సిరి హనుమంతుకు అవకాశం దక్కడం విశేషం. గతంలో 'సీతాపయనం'తో ఆకట్టుకున్న సిరి.. త్వరలో 'చెన్నై లవ్ స్టోరీ'తోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే బన్నీ చిత్రంలో ఆమె భాగం కానున్న విషయాన్ని నిర్మాత ఎస్‌కెఎన్ ఓ కార్యక్రమంలో స్వయంగా వెల్లడించడంతో ఈ వార్తకు అధికారిక ముద్ర పడింది. అయితే ఆమె పోషించే పాత్రపై మాత్రం మేకర్స్ గోప్యత పాటిస్తున్నారు. దీంతో ఆ క్యారెక్టర్ ఏంటనే దానిపై ఫ్యాన్స్‌లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం ముంబైలో ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మాఫియా నేపథ్యంలో ఓ డాన్ చుట్టూ తిరిగే కథతో ఈ సినిమా రూపొందుతోందని, యాక్షన్ ఘట్టాలు నెక్స్ట్ లెవెల్‌లో ఉంటాయని టాక్. ఇక ఈ చిత్రంలో దీపికా పడుకోణె హీరోయిన్‌గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీకపూర్ కూడా కథానాయికలుగా నటిస్తుండటంతో ఇది మల్టీ-హీరోయిన్ ప్రాజెక్టుగా మారింది. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న చిత్రానికి అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్లు పనిచేస్తుండటం మరో హైలైట్. 'పుష్ప' తర్వాత బన్నీ నుంచి వస్తున్న ఈ పాన్-ఇండియా సినిమాపై ట్రేడ్ వర్గాలు కూడా భారీ అంచనాలు పెట్టుకున్నాయి.





## నోలన్ 'ఒడిస్సీ'.. వసూళ్ల సునామీ!

భారీ అంచనాల మధ్య జూలై 17న విడుదలైన క్రిస్టఫర్ నోలన్ మ్యాగ్నమ్ ఓపస్ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర లిఖిస్తోంది. హోమర్ రచించిన ప్రఖ్యాత గ్రీకు ఇతిహాసం ఆధారంగా, హాలీవుడ్ స్టార్ మాట్ డామన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం.. తొలి వీకెండ్‌లోనే ప్రపంచవ్యాప్తంగా 264.1 మిలియన్ డాలర్ల (సుమారు రూ.2,500 కోట్లకు పైగా) గ్రాస్ వసూళ్లు రాబట్టింది. ఇందులో ఉత్తర అమెరికా నుంచే 124.5 మిలియన్ డాలర్లు రాగా, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి 139.6 మిలియన్ డాలర్లు వచ్చాయి. 'డార్క్ నైట్ రైజెస్', 'డార్క్ నైట్', 'ఒప్పెన్‌హైమర్' ఓపెనింగ్స్‌ను దాటేసి నోలన్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ ఓపెనింగ్‌గా నిలవడం విశేషం. ఇక భారత్‌లోనూ ఈ సినిమా దుమ్ము రేపుతోంది. మూడు రోజుల్లో ఇండియాలో రూ.73 కోట్లకు పైగా నెట్ కలెక్షన్లు సాధించి.. 'ఒప్పెన్‌హైమర్'ను సైతం వెనక్కి నెట్టి భారత్‌లో నోలన్ బెస్ట్ ఓపెనింగ్ వీకెండ్‌గా రికార్డు సృష్టించింది. ఐమ్యాక్స్ వంటి ప్రీమియం ఫార్మాట్లకు విపరీతమైన డిమాండ్ ఉండటం, పాజిటివ్ టాక్ ఈ జోరుకు కారణమని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. రాటెన్ టొమాటోస్‌లో 95 శాతం రేటింగ్‌తో నోలన్ కెరీర్‌లోనే బెస్ట్ రివ్యూలు ఈ చిత్రానికి దక్కడం మరో హైలైట్. సుమారు రూ.2 వేల కోట్లకు పైగా బడ్జెట్‌తో, కేవలం 91 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ.. ఈ స్పీడ్ చూస్తుంటే అతి త్వరలోనే బిలియన్ డాలర్ క్లబ్‌లో అడుగుపెట్టడం ఖాయమని అంచనాలు వెలువడుతున్నాయి.

## మీ ఆరోగ్యం ఎలా ఉంది..? సల్మాన్ స్టైలిష్ కౌంటర్!

బాలీవుడ్ భాయిజాన్ సల్మాన్ ఖాన్ ఆరోగ్యంపై రెండు రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. బరువు తగ్గి, కాస్త అలసిపోయినట్టు కనిపించడంతో అభిమానుల్లో ఆందోళన మొదలైంది. 'భాయ్ అనారోగ్యానికి గురయ్యారా?' అంటూ నెట్టింట పోస్టుల మీద పోస్టులు వెల్లువెత్తాయి. ఐతే ఈ రూమర్లకు సల్మాన్ తనదైన స్టైల్లో చెక్ పెట్టారు. తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు షేర్ చేస్తూ.. 'మీ అందరి ఆరోగ్యం ఎలా ఉంది..?' అంటూ చమత్కార క్యాప్షన్ పెట్టారు. తన ఆరోగ్యంపై ఆరా తీస్తున్న వారికే ఎదురు ప్రశ్న వేస్తూ.. తాను భేషుగ్గా ఉన్నానని పరోక్షంగా క్లారిటీ ఇచ్చేశారు. ఈ పోస్టుకు బాలీవుడ్ సెలబ్రిటీలు నవ్వుల ఎమోజీలతో స్పందిస్తుండగా.. ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఇక వర్క్ ఫ్రంట్ విషయానికొస్తే.. సల్మాన్ ప్రస్తుతం 'మాతృభూమి' చిత్రంలో నటిస్తున్నారు. అయితే ఈ సినిమా సెన్సార్ పరమైన చిక్కులు ఎదుర్కొంటుండటం మేకర్స్‌కు తలనొప్పిగా మారింది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టులో ఈ చిత్రం విడుదల కావాల్సి ఉంది. కానీ ఈ అంశంపై మీడియా ప్రశ్నించగా సల్మాన్ మౌనం వహించడంతో.. సినిమా రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. మరి భాయ్ 'మాతృభూమి' అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు వస్తుందా లేదా అనేది చూడాలి.

